ఆమ్ ఆద్మీ పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప సిటీలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు జిల్లా కన్వీనర్ సాజిద్ హుసేన్ రాష్ట్ర జాయింట్ సహాయ కార్యదర్శి ఫైజ్ దస్తగిరి, జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా, సీనియర్ నాయకులు బేరిలా శ్రీనిసులు అరుణాచల హాస్పిటల్స్ పక్కన ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాజిద్ హుసేన్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్ర ప్రజల అభివృద్ధికి పాటుపడుతున్న ఏకైకపార్టీ ఆమ్ఆద్మీపార్టీ అని రాష్ట్ర ప్రజలు గ్రాహించాలన్నారు. ఢిల్లీ తరహాలో ఆంధ్రప్రదేశ్ లోను ఉన్న ప్రతిపిల్లవాడి మెరుగైన విద్య. ప్రతికుటుంబనికి మెరుగైన వైద్యం ఉచిత కరెంటు తాగునీరు మహిళలకు ఉచిత బస్సు సర్వీస్ ప్రభుత్వ కార్యాలయంలో అవినీతి రహితపాలన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కలిపించి ప్రజాలను అభివృద్ధిపరిచే ఏకైక లక్ష్యమే అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీదని ప్రజలందరూ ఆమ్ ఆద్మీ పార్టీని ఆశీర్వదించి ప్రతి ఒక్కరూ ఆమ్ఆద్మీపార్టీ సభ్యత్వం నమోదు చేయించు కుని మిస్ కాల్స్ ఇవ్వాలని 18004197874 లేదా 9000422282కి కాల్స్ చేసి బలోపేతం చేయాలని సాజిద్ హుసేన్ ప్రజలందరిని కోరారు.

మోదీ పాలలో విశ్వనీయత కోల్పోయిన సీబీఐ

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రధాని మోదీ పాలనలో ప్రపంచ గుర్తింపు పొందిన జాతీయ దర్యాప్తు సంస్థ (సీబీఐ) విశ్వనీయత కోల్పోయిందని కాంగ్రెస్ మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే సీబీఐ సర్వోన్నత సంస్థ అని ఈ సంస్థ 1963లో ఏర్పాటైందన్నారు. ప్రత్యక్షంగా ప్రదాన మంత్రి ఆధ్వర్యంలో ఈ సంస్థ ఉంటుందన్నారు. మోదీ పాలనలో సీబీఐ లక్ష్యాలను పూర్తిగా విస్మరించిందన్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డిని పులివెందుల పట్టణంలో ఇంటి వద్దనే అరెస్టు చేసిన సీబీఐ అధికారులు కుమారుడు అవినాష్‌రెడ్డి విషయంలో కర్నూలులో అరెస్టు చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండటం విడ్డూరంగా ఉందన్నారు. జయ లలిత, లాలూప్రసాద్ యాదవ్, మనీష్ సిసోడియా, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వంటి నాయకులను అరెస్టు చేసిన సీబీఐ అధికారులు అవినాష్‌రెడ్డి అరెస్టు విషయంలో మౌనం వహించడం ఏమేరకు దారితీ స్తుందో తెలియాలన్నారు. అన్ని ఆధారాలున్నా అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయలేకపోవడం పట్ల సీబీఐపై దేశ ప్రజలకు నమ్మకంపోయిందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు అవినాష్‌రెడ్డి అరెస్టుపైనే దృష్టి సారించా యన్నారు. వైఎస్ భాస్కర్‌రెడ్డిని అరెస్టు చేసినప్పుడు తలెత్తని శాంతి భద్రతలు అవినాష రెడ్డిని అరెస్టు చేస్తే ఉత్పన్నమవుతాయా అని ప్రశ్నిం చారు. శాంతి భద్రతల సమస్య వస్తుందని జిల్లా పోలీస్ యంత్రాంగం చెప్పడంలో హేతుబద్ధతలేదన్నారు. తల్లికి సీరియస్ ఉందని వైద్యులు చెప్పడం ఆ మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వంటి నగరాలకు తీసుకెళ్లకుండా కర్నూలులోనే ఉంచడం శోచనీయమన్నారు ఇప్పటికైనా చట్టపరంగా అన్ని సెక్షన్లను వినియోగించి మాజీ మంత్రి వివేక హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్‌రెడ్డిని అరెస్టు చేసి వారి విశ్వనీయత నిరూపించుకోవాలని ఆయన కోరారు.

ఆర్టీపీపీ సీఈని కలిసిన యూనియన్ నేతలు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఇక్కడికి సమీపంలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఆర్టీపీపీ) నూతన సీఈగా బాధ్యతలు స్వీకరించిన టి.నాగరాజును మంగళవారం ఏఐటీయూసీ అనుబంధ ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేశా రు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నా శివయ్య, జెన్‌కో కార్యదర్శి ఎం.గంగాధర్, జెన్‌కో కార్యనిర్వాహక అధ్యక్షులు ఎస్.వెంకట్, ప్రాంతీయ కార్యదర్శి ఎస్.నూర్‌బాషతో పాటు ఎస్.వి.సుబ్బయ్య, హెచ్.నరసింహులు, మాద్రోస్, సుబ్బరాయుడు, జమాల్‌బాష, మునిరామయ్య, నారబోయిన రాము, సాంబశివారెడ్డి, రాజేష్, దస్తగిరి, శేఖర్, ప్రసాద్, రామస్వామి నాయక్, ఆదినారాయణ, కుమార్, నాగిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరెంటు కోతలు, ఛార్జీల మోతలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : విరాష్ట్రంలో ఒక వైపు విద్యుత్ కోతలతో పాటు కరెంటు ఛార్జీల మోతలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రైల్వేస్టేషన్ సమీపాన ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌ను రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు ఆదేశాల మేరకు ఒంటిమిట్ట మండల టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున ముట్టడించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి టారీఫ్‌లు కుదింపులు, స్లాబ్ మార్పులు, అదనపు డిపాజిట్లు, అదనపు లోడ్ అని చెప్పి ఏసీబీల పేరుతో ఇప్పటి వరకు ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ఇటు సామాన్య ప్రజలను, రైతు విద్యుత్ వినియోగదారులపై 7.5,18 కోట్లు అదనపు భారం మోపి రాష్ట్ర ప్రజల నడ్డివిరిచారన్నారు. ఇప్పటికీ కోలుకోలేకున్నారని టీడీపీ నాయకులు దుయ్యపట్టారు. విద్యుత్ సంస్థలతో చేసుకున్న ఒప్పందం ప్రకారం సోలార్‌విండో పవర్ కొనుగోలు చేయకుండా కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్‌లో యూనిట్ ధర రూ.10లకు పైగా కొంటూ రోజుకు 10కోట్లభారం మోపుతున్నారన్నారు. అసలు థర్మల్ పవర్ స్టేషన్‌లో సామర్థ్యానికి తగ్గట్లుగా విద్యుత్ ఉత్పత్తి చేయడం లేదని విమర్శించారు. ప్రతి వేసవిలో సాంకేతిక కారణాలు చెప్పి జగన్ చేతగానితనానికి నిదర్శనమన్నారు. కమీషన్ల కోసం తన బినామీ కంపెనీలైన షిరిడిసాయి, హిందుజల కంపెనీలకు దోచిపెడుతూ విద్యుత్‌రంగాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఇప్పటికైనా మండల ప్రజలు తేరుకొని రాబోవు ఎన్నికల్లో టీడీపీకి ఓటువేసి ఈ సైకో పాలనకు చరమగీతం పాడాలని మండల టీడీపీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు ఉన్నం కిరణ్‌స్వామి, నామాల వెంకటయ్య, వీరాంజనేయులురెడ్డి, చింతగింజల సుబ్రమణ్యం, నడింపల్లె మౌలాలి, మామిళ్ల శ్రీహరి, మామిళ్ల కృష్ణయ్య, మోదగల హరి, ఆలూరి వెంకటసుబ్బయ్య, గోపాల్‌రెడ్డి, ప్రసాద్, కొత్తపల్లె ఆంజనేయులు, చిన్నకొత్తపల్లె బీసీ నాయకుడు అయ్యవారయ్య, నడింపల్లె సుబ్బారెడ్డి, పెద్దఎత్తున టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెరిగిన కరెంటు కోతలు, విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా టీడీపీ నిరసన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వి.ఎస్ అమీర్ బాబు, టీడీపీ పార్లమెంటు ప్రధాన అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శులు ఎస్ గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, రైతు నాయకుడు జి లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం రాష్ట్రంలో పెరిగిన కరెంటు కోతలు మరియు విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ మంగళవారం కడప నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి వి.ఎస్.అమీర్ బాబు ఆధ్వర్యంలో కడప అప్సర థియేటర్ వద్ద ఉండే సబ్ స్టేషన్ ఎదురుగా నిరసన ప్రదర్శన చేపట్టడం జరిగిందన్నారు. జగన్ రెడ్డి లూటీ, అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై రూ.57,188 కోట్ల భారాలు మోపారు. క్విడ్ ప్రోకోలకు ప్రభుత్వ విద్యుత్ సంస్థల్లో వాటి సామర్థ్యం మేరకు ఎందుకు విద్యుత్ ఉత్పత్తి చేయడంలేదు..? జగన్ బినామీ ప్రయివేటు విద్యుత్ సంస్థల వద్ద కమీషన్లకు అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు. కమీషన్ల కోసం కృత్రిమ కొరత సృష్టిస్తూ బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు రూ. 12 వేల కోట్లకుపైగా ఖర్చు చేశారు. అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ షిర్డీ సాయి ఎలక్ట్రికల్ వద్ద రూ.60వేలు ధర ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కు రూ.1.30 లక్షలకు ఎందుకు కొంటున్నారని ప్రశ్నించారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచింది లేదు. కరెంట్ కోతలు బాగా పెరి గాయి, పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ప్రకటిం చారు. సేవలు నామమాత్రమైన ప్పుడు చార్జీలు భారీగా పెంచడం ఎందుకు..? ఇందుకు కారణం ప్రభుత్వ అసమర్ధత, అవినీతి కాదా..? అని మండిపడ్డారు. విద్యుత్ రంగంలో చంద్రన్న చేసిన కృషికి కృతజ్ఞత లేదు సరికదా పైగా నిందలు వేస్తున్నారు. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లుందని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి సొంత లాభం కోసం అప్పులు చేస్తూ ఆ భారాలను విద్యుత్ వినియోగదారులపై మోపబోతున్నారన్నారు. కోతలు లేని కరెంటు ఇవ్వాలి. విద్యుత్ కొనుగోళ్ల అవినీతిపైన, ఒప్పందాలపైన విచారణ సంఘం ఏర్పాటు చేయాలి. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి, అవినీతి కోసం పెడుతున్న మోటార్లకు మీటర్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జలతోటి జయకుమార్, నక్కల శివరామ్, కోమ్మలపాటి సుబ్బరాయుడు సానపు రెడ్డి రవి శంకర్ రెడ్డి, యాటగిరి రామ్ ప్రసాద్, నాసర్ ఆలీ, మాసా కోదండ రామ్, నభీకోట్ శ్రీనివాసులు, జియాఉద్దీన్ మేకల వేంకటేష్, యాదవ్ ప్రేమ్ కుమార్, మమ్మద్ కోమ్మలపాటి సురేష్ సుబ్బరాయుడు యాదవ్ వార్డు ఇన్చార్జులు జనార్ధన్ రెడ్డి భరత్, శ్రీనివాసులు, అంజీ, వరదా కిరణ్, సుధాకర్ యాదవ్ రమేష్ బాబు టిడిపి నగర మహిళ నాయకురాలు వరదా పార్వతి, పాల్గొన్నారు.

40శాతం రాయితీపై విత్తనకాయలు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: ఈ ఏడాది ఖరీఫ్‌లో వేరుశనగ విత్తనం సాగించే రైతులకు 30శాతం రాయితీపై ప్రభుత్వం విత్తనకాయలు అందజేయనున్నట్లు సింహాద్రిపురం మండల వ్యవసాయాధికారి శివమోహన్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ దఫా కూడా కె-6 రకం విత్తనకాయలను అందజేస్తారన్నారు. అవసరమైన రైతులు ఈ నెల 26వ తేదీ నుంచి ఆయా గ్రామాలల్లోని ఆర్‌బికెలలో సంప్రదించవచ్చన్నారు. కిలో రూ.93లు ధర ఉన్న విత్తన కాయలు రూ.33.20 రాయితీపోనూ రూ.55.80లు రైతు వాటా చెల్లించాల్సి ఉందన్నారు. ఆరెకరాకు 30కిలోల బస్తా చొప్పున అలాగే ఒకటిన్నర ఎకరాకు మూడు బస్తాల వరకు విత్తనకాయలు అందజేస్తారన్నారు. విత్తకాయలు అవసరమైన రైతులు ఆయా ఆర్‌బికెలలో ముందుకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉందన్నారు. ఆర్‌బికెలలో ధ్రువీకరణ పత్రం పొందిన తర్వాత డబ్బులు చెల్లించిన తర్వాత రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఆ తర్వాత విత్తనకాయలను పంపిణీ చేస్తామని, ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని శివమోహన్‌రెడ్డి కోరారు.

లింగాలలో: ఖరీఫ్‌లో వేరుశనగ పంట సాగు చేసే రైతుల కోసం ప్రభుత్వం రాయతీపై వేరుశనగ విత్తనకాయలు మంజూరు చేసినట్లు ఏఈఓ రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ లింగాల మండలానికి 500క్వింటాళ్ల మంజూరయ్యాయని, ఇందులో కె-6రకం విత్తనకాయలు అందుబాటులో ఉన్నాయన్నారు. క్వింటా రూ.9300లు పూర్తిధర కాగా 40శాతం రాయితీపోనూ రైతు క్వింటాకు రూ.5580లు చెల్లించాలన్నారు. అవసరమైన రైతులు విత్తనకాయల కోసం ఆర్‌బికెలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా కోరారు.

వేములలో: వేముల మండల వ్యాప్తంగా ఖరీఫ్ సాగులో వేరుశనగ సాగు చేయాలనుకునే రైతులకు ప్రభుత్వం 40శాతం రాయితీతో మేలురకం కె6రకం విత్తనకాయలను అందజేస్తుందని వ్యవసాయాధికారి చెన్నారెడ్డి తెలిపారు. అవసరమైన రైతులు విత్తనకాయల కోసం ఆయా ఆర్‌బికెలలో రిజిస్ట్రేసన్ చేయించుకోవాలన్నారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పర్యావరణ హితజీవనశైలిపై ర్యాలీ

విశాలాంధ్ర-పులివెందుల: వచ్చే నెల 5వ తేదీన పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో మంగళవారం పర్యా వరణ హితజీవనశైలిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసి న మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి ప్రజల జీవన విధానంలో పర్యావరణ ప్రాముఖ్యత, పరిరక్షణ కోసం చేపట్టాల్సిన పనులను వివరించారు. మెప్మా పథక సంచాలకులు సురేష్‌రెడ్డి కేంద్రం చేపట్టిన ఆర్ఆర్ఆర్ గురించి కార్యక్రమంలో ప్రజలు వారికి అవసరమైన మేరకు వనరులను వినియోగం చుకోవడం, ఇతరులకు ఉపయోగపడే వస్తువులు నిరుపయోగం కాకుండా వాడుకునే విధంగా, పనికి రాని వస్తువులు ఉపయోగించి పనికి వచ్చేలా ఉపయోగంలోకి తేవడం వంటి వివరాలను వివరించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీ ధర్, సీఎమ్ఎమ్ గంగులయ్య, సీవోస్ నాయుడు, నాగన్న, హరిత పాల్గొన్నారు.

నాపరాయిపై కన్సల్టేషన్ ఫీజు రద్దు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : కడప స్టోన్‌గా పిలువబడే నాపరాయి సరఫరాకు సంబంధించి ఇప్పటి వరకు వసూలు చేస్తు న్న కన్సల్టేషన్ ఫీజును రద్దు చేస్తున్నట్లు రాయల్టీ వసూలు కాంట్రాక్టు సంస్థ జిల్లా పర్యవేక్షకులు శ్రీకాంత్ రెడ్డి, నిహాన్ స్పష్టం చేశారు. మంగళవారం వారు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ నిన్నటి వరకు టన్ను నాపరాయిపై కన్సల్టేషన్ ఫీజుతో కలిపి రూ.230గా తాము వసూలు చేసేవారమని ఇక నుంచి కన్సల్టేషన్ ఫీజు రూ.110ను మినహాయించి రూ.120మాత్రమే వసూలు చేయడం జరుగు తుందని వారు వివరించారు. కట్టుడురాళ్ల (గోడరాళ్లు) విషయంలో ఎలాంటి రాయల్టీ ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని వారు స్పష్టతనిచ్చారు. తక్షణం ఈ విధానం అమలులోకి వస్తుందని వారు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి ప్రభుత్వ పెద్దలను ఒప్పించి ఫీజుల తగ్గింపుకు చొరవ చూపారని వారు గుర్తుచేశారు. అలాగే నాపరాళ్ల రవాణా అంశంలో టన్నేజీపై పదిశాతం మేర రాయల్టీ మినహాయింపు కూడా ఇస్తున్నామని ప్రకటించారు.

మట్కా డబ్బుల విషయమే గొడవ

విశాలాంధ్ర -పులివెందుల: పట్టణ పరిధిలోని నగరి గుట్ట ప్రాంతంలో మట్కా విషయం మంగళవారం ఇరువురి వ్యక్తుల మధ్య గొడవకు దారి తీసిందని కడప పార్లమెంటు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులు గారి విజయ్, పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, టిడిపి సీనియర్ నేత నల్లగారి భాస్కర్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల లోని నగరిగుట్టలో నివాసం వుండే మోట వినోద్ పై వేట కొడవలితో హత్యా యత్నం జరగడం గురుంచి ఆరాదీస్తే మటక డబ్బుల విషయమై తగాదా అని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. డేనియల్ అలియాస్ మట్కా డేని?మట్కా రవి దగ్గర వుండే రత్నాకర్ అలియాస్ గుల్లోడు అనే వ్యక్తి ఇంటికి వెళ్లి వినోద్ కు ఇవ్వవలసిన మటకా డబ్బులు అడగగా డబ్బులు పెద్ద మొత్తం కావడంతో ఈ రోజు రేపు అంటూ జాప్యం చేయడంతో డబ్బులు ఇవ్వమని గట్టిగా అడిగగా వినోద్ కు డబ్బులు ఇవ్వవలసి వస్తుందనే నెపంతో వారి దగ్గర ఉన్న వేట కొడవలితో దాడి చేయగా వినోద్ పరిస్థితి విషమంగా ఉన్నం దున కడప హొలిస్టిక్ హాస్పిటల్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ మట్కా గ్యాంగ్ ఇలాంటివే కాక మటక అప్పు రాస్తూ ఆడించి డబ్బులు పోగొ ట్టుకున్న వారిని బెదిరించి వారి ఇల్లు కూడా రాపించుకోవడం చాలా గోరం అని చెప్పుకోవ చ్చు. ఇలాంటి పరిస్థితులు వస్తాయనే గతంలో మా నియోజక వర్గ ఇంచార్జి బి.టెక్ రవి మటక అరికట్టేందుకు చర్యలు తీసుకొమ్మని అధికారులకు హెచ్చరించడం జరిగిందన్నారు. మట్కా మహమ్మారి పులివెందులలో లేకపోతే యువకుల మధ్య ఈ వివాదం వచ్చేది కాదని వారు వెల్లడించారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు మట్కాను అరికట్టకపోతే ఇలాంటి ఎన్నో సంఘటనలు చూడాల్సి వస్తుందని, మట్కా ఆడించే వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

పాదయాత్రను జయప్రదం చేయండి: సీపీఐ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 29 లక్కిరెడ్డపల్లె, నుండి అన్నమయ్య జిల్లా, రాయచోటి కలెక్టరేట్ వరకు జరిగే పాద యాత్రను జయప్రదం చేయాలని, సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లి మండ లం లక్కిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 2006- 2007 సంవత్సరంలో కడప బెంగళూరు రైల్వే లైన్ కోసం రాష్ట్ర ప్రభుత్వము నుండి 50 శాతం నిధులు కేటాయిస్తామని ఒప్పుకొని 2010 సెప్టెంబర్ మాసంలో అప్పటి రైల్వే శాఖ మంత్రి మునియప్పతో శంకుస్థాపన చేయించి మొత్తం 4 దశలలో 5 సంవత్సరాల లోపు కడప బెంగళూరు రైల్వే లైన్ పూర్తి చేయాలని 2008 -2009 కేంద్ర బడ్జెట్ సమావేశంలో 1000 కోట్ల అంచనాలతో ఆమోదం తెలిపి డిజైన్ చేశారు. , మొదటి దశలో 153 కోట్లు కేటాయించారు. అందులో భూసేకరణ సంబంధించి 89 కోట్లగాను కేంద్ర రైల్వే శాఖ 20 కోట్లు ఖర్చు చేసింది. ఈ దశలో 21.8 కిలోమీటర్ల వరకు రైల్వే లైన్ నిర్మాణం చేపట్టారు. అది కడప నుండి గంగనపల్లి, పెండ్లిమర్రి,వరకు పట్టాలు వేశారు. 311,84 ఎకరాల భూమిని సేకరించారు. అందుకు సంబంధించి 199,2 కోట్ల రూపాయలు ఈ లైను కోసం ఖర్చు చేశారు. 2 దశలో పెండ్లిమర్రి నుండి లక్కిరెడ్డిపల్లె మీదుగా రాయచోటి వరకు, రాయచోటి, నుండి వాల్మీకిపురం వరకు రైల్వే లైన్ వేయవలసి ఉంది, 3 దశలో మదనపల్లె రోడ్డు ఆంధ్రప్రదేశ్ సరిహద్దు నుండి కర్ణాటక సరిహద్దు ముళబాగల్ వరకు రైల్వే లైన్ వేయాల్సి ఉంది, 4 దశలో ముళబా గల్ నుండి కోళార్ మధ్య నిర్మాణం చేపట్టే విధంగా ఇలా నాలుగు దశలో కడప బెంగళూరు రైల్వే లైన్ 276 కిలోమీటర్లు పూర్తి చేయాలని అప్పటి ముఖ్యమంత్రి దివంగత నేత రాజశేఖర్ రెడ్డి గారు ప్రతిపాదనలు తయారుచేసి, రాయచోటి నియోజకవర్గ అభివృద్ధి చేయాలని సంకల్పించారు. కానీ నేడు అది నెరవేరకపోవడం చాలా దురదృష్టకరం అన్నారు వై యస్ రాజశేఖర్ రెడ్డి కళలను ఆశయాలను నెరవేరుస్తానని చెప్పిన ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వము నుండి ఖర్చు పెట్టలేమని, కడప జిల్లాలోని ముద్దనూరు, అనంతపురం జిల్లా ముదిగుబ్బ వరకు 82 కిలోమీటర్లు పనులు చేపడితే తక్కువ ఖర్చుతో అయిపోతుందని, కేంద్రానికి లేఖ రాసినట్లు కేంద్రంలోని ప్రభుత్వం చెప్పడం చూస్తుంటే నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లా రాయచోటికి రైలు సౌకర్యం కలగానే మిగిలిపోతుందని కనీసం ఈ ప్రాంత ఎమ్మెల్యే ఎంపీ గాని అధికార పార్టీ నేతలు ఎవరు మాట్లాడకపోవడం చూస్తుంటే వారికి ఈ ప్రాంత అభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో ప్రజలు గమనించాలని, వారికి ఓట్లు సీట్లు తప్ప ప్రజల ఆకాంక్షలు అవసరాలు పట్టించుకోలేదన్నారు రాయచోటికి రైల్వే లైన్ రావడం ద్వారా రాయచోటి జిల్లా అభివృద్ధి నియోజకవర్గ అభివృద్ధితో పాటు రైతులు పండించే పంటలు, మామిడి, టమోటా ఎగుమతి చేసుకోవడానికి మరియు రైతులకు ఉపయోగపడే మోటార్ పరికరాలు బెంగుళూరు నుండి దిగుమతి చేసుకోవచ్చు ఉపాధి అవకాశాల కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లే కార్మికులు నిరుద్యోగులకు అవకాశాలు ఏర్పడతాయి. కావున ఈ తరుణంలో రాయచోటి బెంగళూరు రైల్వే సాధన కోసం సిపిఐ మే 29 తేదీన లక్కిరెడ్డి పల్లె నుండి అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వరకు జరిగే ప్రజాపాదయాత్రకు కర్షకులు కార్మికులు నిరుద్యోగులు వ్యాపారస్తులు విద్యార్థులు మేధావులు ప్రజాసంఘాల నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలో ఉన్న డ్వాక్రా మహిళా సంఘాలను బలోపేతం చేయాలని, రుణాలను బ్యాంకుల ద్వారా సంఘాలకు అందించాలని, ఈ మండలంలో 837 డ్వాక్రా సంఘాలు ప్రభుత్వం నుండి వచ్చే రుణాలను వారికి అందించేవిధంగా వెలుగుసిబ్బంది సంఘాలను బలోపేతం చేయాలని జిల్లా డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్‌నాయక్ పేర్కొన్నారు. మంగళవారం బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని పరిషత్ కార్యాలయంలో వెలుగు సిబ్బందితో సమావేశాన్ని శ్రీనిధి మేనేజర్ గూగూడు అధ్యక్షత వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆనంద్‌నాయక్ మాట్లాడుతూ సంఘాలలో ఏ గ్రేడ్ 148, బి గ్రేడ్ 346, సీ గ్రేడ్ 270, కొన్ని ఓడీఎఫ్ గ్రూపులుగా మారుతున్నాయని సిబ్బంది పనితీరుపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గ్రామాలలోకి వెళ్లి డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశాలు ఏర్పాటుచేసుకుంటూ సంఘాలను బలోపేతం చేయడంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. శ్రీనిధి రుణాలు మహిళలకు సక్రమంగా అందడం లేదని వారి దగ్గర నుండే వసూలు కూడ అంతంత మాత్రమే ఉన్నాయని, హౌసింగ్ గృహాలు రుణాలు బ్యాంకుల ద్వారా ఎందుకు వారికి అందించడం లేదని అన్నారు. మొత్తం 147హౌసింగ్ రుణాలు ఇచ్చినట్లుగా ఈ మండలంలో అన్నిదాంట్లో జీరో ఉందని వెలుగు వారు సిబ్బంది పనితీరు నచ్చడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్నా తోడే, జగనన్నా చేయూత వంటి పథకాలలో బ్యాంకుల ద్వారా ఎంతమందికి రుణాలు ఇచ్చారో ఏ ఒక్క సిబ్బంది చెప్పకపోవడం బాధాకరంగా ఉందని పేర్కొన్నారు. ఈ విశయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని అన్నారు. గత ఏడాదిలో ఈ మండలం నుండి 560మంది మహిళలకు జగనన్నా చేయూత ద్వారా బ్యాంకులలో అంగడి పర్సనల్ లోన్లు అందించడం జరిగిందని ఆ రుణాలను పొందిన వారిడేటాను శీర్శిక దగ్గర లేకపోవడం బాధాకరంగా ఉందన్నారు. రుణాలు తీసుకున్న మహిళలు అంగళ్ల వద్ద బోర్డులను ఉన్నాయా లేవో తెలియని అయోమయంలో సిబ్బంది ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం ప్రకాష్‌రావు, సీసీలు భాస్కర్, దానియేలు, అంతయ్య, నారాయణ, సుబ్బరాయుడు, ఆనందయ్య, మండల సమైక్య అధ్యక్షురాలు, వీఓలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజారెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక వైఎస్ రాజారెడ్డి ఘాట్ వద్ద మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తండ్రి వైఎస్ రాజారెడ్డి 25వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజారెడ్డి ఘాట్ వద్ద ముఖ్యమంత్రి తల్లి వైఎస్ విజయమ్మ, వైఎస్ భార తమ్ములు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం జీసెస్ చారిటబుల్ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

మహమ్మద్ అలీ కుటుంబాన్ని పరామశించిన ఎంపీ, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు లోగత శుక్రవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ కూతవేటు దూరంలో ఓదుండగుడు మృతుడు మహు మ్మద్‌అలీ నిద్రిస్తుండగా బైటికి పిలిచి పొడిచిచంపిన ఘటన పట్టణంలో కలకలం రేపిన .సమా చారం పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో ఎంపీ. మిద్దున్ రెడ్డి ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి మంగళవారం మహుమ్మద్ అలీ కుటుంబాన్ని పరామర్శిం చారు.మృతుడు మహుమ్మద్‌అలీ కు ముక్కుపచ్చలారని చిన్నచిన్న బిడ్డలు ఉండడం చూచి ఎంపీ చలించిపోయారు.మృతుదేహాన్ని చూడడానికి రావడంతో మృతుడు మహుమ్మద్ అలీ కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిం చారు. అనంతరం కుటుంబసభ్యులకు పరా మర్శించారు.

ఘర్షణ కేసులో ఏడాది జైలుశిక్ష

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పొలం రహదారి విషయంలో ఘర్షణకు దిగి ఒక వ్యక్తిపై దాడి చేసిన ఘటనకు సంబంధించిన కేసులో ముద్దాయి జిల్లెల్ల చంద్రశేఖర్‌రెడ్డికి ప్రొద్దుటూరు అసిస్టెంట్ సెషన్ జడ్జి బి.శివప్రసాద్ యాదవ్ ఒక సంవత్సరం జైలుశిక్షతో పాటు రూ.50వేలు జరిమానా విధించడం జరిగింది. స్థానిక సీఐ మంజునాధరెడ్డి తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లెల్ల చంద్రశేఖర్‌రెడ్డి వారి అన్నదమ్ములు కలిసి పొలం వద్ద జిల్లెల్ల శ్రీనివాసులురెడ్డి, చెమికల చంద్రశేఖర్‌రెడ్డి అనే ఇద్దరిపై రాడ్లు, రాళ్లతో దాడి చేసి గాయపరచడం జరిగింది. ఆ మేరకు అప్పటి స్థానిక ఎస్ఐ లక్ష్మీనారా యణ కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేశారు. ప్రస్తుత సీఐ మంజునాధరెడ్డి సాక్షులను కోర్టులో హాజరుపరిచి ముద్దాయికి శిక్ష పడేలా కృషి చేశారు. కేసును అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.ఓబులేసు వాదించారు. కాగా ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడేలా కృషి చేసిన ఎస్ఐ లక్ష్మీనారాయణ, సీఐ మంజునాధరెడ్డి, కోర్టు కానిస్టేబుల్ ఆంజనేయులు తదితరులను జిల్లా ఎస్పీ అన్బురాజన్ అభినందించారు. ఇదిలా ఉండగా ఏడాది జైలు శిక్షతో పాటు రూ.50వేలు జరిమానా విధించిన జడ్జి శివప్రసాద్ యాదవ్ రూ.50వేలు చెల్లించని పక్షంలో మరో రెండు నెలలు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తమ తీర్పులో వెల్లడించారు.

వడదెబ్బ నివారణపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సిఎస్ఎస్ ఆర్ ఎస్ఆర్ఆర్ ఎమ్ డిగ్రీ పీజీ కళాశాల ఆధ్వ ర్యంలో వడదెబ్బ నివారణ పై అవగాహన ర్యాలీ మంగళవారం ఆ కళాశాల ఎన్‌సిసి లెఫ్టినెంట్ పి.ప్రదీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల చేత వడదెబ్బ నివారణ పై అవగాహన ర్యాలీ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీ కళాశాల నుండి రైల్వే గేట్ వరకు ర్యాలీ కొనసాగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజలకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుందని అందువల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని వడదెబ్బ తగలకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని అన్నారు. ముఖ్యంగా టోపీ పెట్టుకోవ డం, తలకు రుమాలు చుట్టుకోవడం, ఉదయం 10 తర్వాత అత్యవసరమైతే తప్ప బయటకు రాకుండా ఉండడం, ఎక్కువగా మంచినీరు, గ్లూకోజ్, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీరు త్రాగడం వలన వడదెబ్బ తగలకుండా ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

నా భూమి సమస్య పరిష్కారం చేయండి..

విశాలాంధ్ర -కమలాపురం : మండల పరిధిలోని ములకలవారిపల్లెకు చెందిన చింతా నాగ సుబ్బమ్మ అనే మహిళా రైతు తన భూమి సమస్య పరిష్కారం చేయాలని మహిళ రైతు ఆవేదన వ్యక్తం చేసింది. మంగళవారం విలేకరులతో తన సమస్యను వెల్లపుచ్చుకుంది. సంబటూరు ప్రాంత పొలాల్లో సర్వే నంబరు రెండు 334/3లో తనకు 1. 86 ఎకరాల పొలం ఉందని అయితే ఇందులో ఆరు సెంట్లు స్థలాన్ని 2006లో మైలవరం దక్షిణ కాలువ నిర్మాణానికి ప్రభుత్వం తీసుకుందన్నారు. అందుకు ప్రభుత్వము నుండి నష్టపరిహారం కూడా వచ్చిందన్నా రు. అయితే అధికారులు చేసిన తప్పిదం వలన నా భూమి పూర్తి గా కాల్వ కిందనే ఆన్లైన్లో కాబడిందని దీనివలన తాను మార్ట గేజ్ చేసుకోలేక పోతున్నానని ఆవేదన వ్యక్తపరిచింది. తన పొలంలో 6:00 కాలువ నిర్మాణానికి పోను మిగిలినది తన స్థలం తనదేనని రెవిన్యూ రికార్డుల్లో ఆమె కోరారు. అధికారుల దృష్టికి పలుమార్లు ఈ సమస్య తీసుకెళ్లిన స్పందించడం లేదని వాపోయింది. అధికారులు తగిన చర్యలు తీసుకోని న్యాయం చేయాలని మహిళా రైతు విన్నవించుకొంది.

అమ్మ ప్రేమను అర్థం చేసుకోండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎంపీ అవినాష్ రెడ్డి పై సత్య సాధింపు చేస్తున్న సిబిఐని వైసిపి నాయకులు దయచేసి అమ్మ ప్రేమను అర్థం చేసుకోండి అని ధర్నా నిర్వహించారు. మంగళవారం కర్నూల్ లోని విశ్వ భారతి హాస్పిటల్ నందు ఎంపీ అవినాష్ రెడ్డి తల్లి అనారోగ్యంతో ఉంటే ఆమెకు తోడుగా ఉన్నటువంటి తన కొడుకుని అరెస్టు చేస్తాననడం బాధాకరమైన విషయం అన్నారు. తన తల్లి ఆరోగ్యం కుదట పడేంత వరకు ఐదు రోజులు గడువు అడిగిన సిబిఐ వినుకోవడం లేదని వాపోయారు. ప్రజా ప్రతినిధి అయిన మా ఎంపీ అవినాష్ రెడ్డికి గడువు ఇవ్వాల ని సిబిఐను కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధాకర్, ఎమ్మెల్సీ ఆర్ రమేష్, మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి, సంగుటూరు ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, శ్రీ రంజన్ రెడ్డి, షఫీ, అజమతుల్లా, త్యాగరాజు, ఇమ్రాని, ఈటే రామచంద్రయ్య, పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



ప్రభుత్వ కాలేజీలకు అధ్యాపకుల నియామకం

విశాలాంధ్ర- సిద్ధవటం : కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో ఉండే బాలికల కాలేజీలకు నూతనంగా అధ్యాపకులను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఈ అవకాశాలని బాలికల తల్లిదండ్రులు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ హెడ్మాస్టర్ శ్రీరాములు మండల ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీరాములు మాట్లాడుతూ గత సంవత్సరంలో ఏర్పాటు అయిన బాలికల కాలేజ్‌కు నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం అధ్యాపకులుగా ఇక్కడ విధులు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని అందులో బి.రామలింగరాజు (కెమిస్ట్రీ) వై.రవి (ఫిజిక్స్), కే.భవాని (తెలుగు), శ్రీహరి (ఇంగ్లీష్) తదితర అధ్యాపకులను రాష్ట్ర ప్రభుత్వం నియమించినదని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

నేడు కేతువిశ్వనాథరెడ్డికి నారాయణ నివాళులు

విశాలాంధ్ర-కడప రూరల్ : అరసం పూర్వ అధ్యక్షులు, ఇప్పటి అధ్యక్షవర్గ సభ్యులు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, కథా రచయిత, విమర్శకులు, పరిశోధకులు, ఆచార్య కేతు విశ్వనాథరెడ్డికి నివాళులర్పించడానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కె.నారాయణ నేడు ఉదయం 7 గంటలకు కడప సింగపూర్ టౌన్షిప్‌లో కేతు విశ్వనాథరెడ్డి కి నివాళు లర్పించడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులకు చెరకురసం పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక గ్రంథాలయంలో మంగళవారం విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు డివి కొండారెడ్డి విద్యార్థులకు చెరకురసం పంపిణీ చేశారు. గ్రంథాలయ వేసవి శిబిరాల కార్యక్రమంలో భాగంగా ఆయన ఈ కార్యక్రమం చేపట్టారు. మంగళవారం రోజున సుమారు 58మంది విద్యార్థులు హాజరయ్యారు. గ్రంథాలయ అధికారి కృష్ణకిశోర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయుడు సిద్దయ్య విద్యార్థులకు కథలు చెప్పి కథలు చదివించారు. యధావిధిగా విద్యార్థులకు పుస్తకపఠనం చిత్రలేఖనం కార్యక్రమాలను నిర్వహించారు.

ప్రభుత్వమే ఆదుకోవాలి

విశాలాంధ్ర-లింగాల: తమను ప్రభుత్వమే ఆదుకోవాలని అరటీ సాగు రైతు వేలూరు మనోహర్‌రెడ్డి కోరారు. ఆదివారం వీచిన పెనుగాలుల దాటికి మండల పరిధిలో అరటితోటలు నేలకొరిగాయి. ఈ క్రమంలో వీచిన పెనుగాలులకు లోపట్నూ తల గ్రామంలోని పలువురు రైతులకు చెందిన అరటితోటలు దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ తాను సుమారు ఐదువేల అరటి చెట్లు సాగు చేశారన్నారు. ఎకరాకు సుమారు లక్ష రూపాయలకు పైగా పెట్టుబడి వెచ్చించానన్నారు. ఇక వారం నుంచి 15రోజుల లోపు దిగుబడి విక్రయించాల్సి ఉందన్నారు. ఈ లోపు ప్రకృతి వైపరీత్యాలకు తాను కూడా దెబ్బతిన్నాన్నారు. సుమారు రెండువేల చెట్లు నేలకొరిగాయన్నారు. గెలలు కూడా నేలరాలిపోవడంతో తీవ్రనష్టం వాటిల్లిలందన్నారు. వేలాది రూపాయలు వెచ్చించి సాగు చేసిన అరటి తీరా దిగుబడి చేతికందే సమయంలో పెనుగాలులు బీభత్సం సృష్టించడంలో తనతో పాటు మరెంతో మంది అరటి రైతులు దెబ్బతిన్నారన్నారు. ప్రభుత్వం స్పందించి దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించి పూర్తిస్థాయిలో పరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

రేపు ప్రతిభా విద్యార్థులకు సత్కారం

విశాలాంధ్ర-పులివెందుల: పదో తరగతి, ఇంటర్‌లలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఈ నెల 25వ తేదీన అహోబిలాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సత్కరిస్తున్నట్లు ఎంఈఓ వీరారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ లేనివిధంగా విద్యారంగానికి ముఖ్యమంత్రి జగన్ పెద్దపీట వేస్తున్నారన్నారు. పేద విద్యార్థులకు పెద్ద చదువుల వరాన్ని అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా జగనన్న ఆణిముత్యాలు చేరుతుందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన టెన్త్, ఇంటర్‌లో నియోజకవర్గస్థాయిలో ఎంతో మంది అద్భుత ఫలితాలు సాధించారన్నారు. అత్యుత్తమ ప్రతిభ సాధించిన ప్రతిభా విద్యార్థులను ఈ నెల 25వ తేదీన కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డిల చేతుల మీదుగా నగదు పరస్కారం అందజేస్తామన్నారు. కార్యక్రమాన్ని విజయంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

ఫ్రెండ్లీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన ప్రభుత్వ ఉద్యోగులు

విశాలాంధ్ర-సిద్దవటం : రాజంపేట నియోజకవర్గం కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండల హెడ్ క్వార్టర్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సిద్ధవటం తాలూకా యూనిట్ తరఫున రిలే నిరాహార దీక్ష చేశారు నాడు ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు నేడు రోడ్లు ఎక్కి వారి డిమాండ్ల పరిష్కారం కోసం నిరాహార చేయడంకొసమెరుపు,మేము దాచుకున్న సొమ్ము కొన్నివేల కోట్ల రూపాయలు ప్రభుత్వం తీసుకున్నదని, ప్రభుత్వంపై దుమ్మెత్తిపోశారు. ప్రస్తుత ప్రభుత్వం కొలువుతీరిన నాటి నుండి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వారు ఆశించిన విధంగా అనేక మేలు జరుగుతాయని రాజకీయ హామీగా సీఎం జగన్ ప్రతిపక్ష హెూదాలో పాదయాత్రలో చేసిన వాగ్దానాలు నెరవేరుతాయని యావత్, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక, పెన్షనరు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు పెట్టుకున్న కోటి ఆశలు నెరవేరులేదని, ఉద్యోగ సంఘాలు మండిపడ్డాయి. ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం పరిచి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం. రమేష్ కుమార్, కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, సిద్ధవటం తాలూకా యూనిట్ అధ్యక్షుడు సి మురళి, బద్వేలు కార్యదర్శి పుష్పరాజు కడప సిటీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, తదితర శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

కడప జిల్లాలో లోకేష్ పాదయాత్ర

జగన్ సొంత జిల్లాకు అన్యాయం: టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర కడప జిల్లాకు చేరుకుందని, నేడు జమ్మలమడుగు నియోజకవర్గము నుండి ప్రొద్దుటూరు, మైదుకూరు, కడప వరకు పాదయాత్ర కొనసాగుతుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పాదయాత్ర వివరాలను మంగళవారం గాయత్రీ టవర్స్‌లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గత ముఖ్యమంత్రులు వారి వారి జిల్లాలను ఎంతగానో అభివృద్ధి చేశారని, జిల్లా వాసిగా ముఖ్యమంత్రి అయిన జగన్ జిల్లాకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే దిశగా ఒక్క పరిశ్రమను ఏర్పాటు చేశారా అని ప్రశ్నించారు. ఒక్క పరిశ్రమను ఏర్పాటు చేయకపోగా ఉన్న పరిశ్రమలను ముప్పు తిప్పలు పెట్టి ఎల్లలు దాటించారని తూర్పారపెట్టారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి, చీని రైతుల గోడు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇసుక, మట్టి, ఎర్రచందనం అమ్ముకుని, సొమ్ము చేసుకోవడంపై ఉన్న శ్రద్ధ ఆ పార్టీ నేతలకు ప్రజా సంక్షేమంపై లేదని విరుచుకుపడ్డారు. వైఎస్ వివేక హత్య నేరారోపణ లో ఉన్న వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి చట్టానికి సహకరించి, తప్పు చేయలేదని కోర్టులో నిర్దోషత్వాన్ని నిరూపించుకోవాలన్నారు. అవినాష్ అరెస్టుపై కర్నూలు ఎస్పీ శాంతి భద్రతలకు, విఘాతకం కలుగుతుందని అనడంపై పోలీసులకు జగన్, అవినాష్ జీతాలు ఇస్తున్నారా అని ఆయన నిలదీశారు. నారా లోకేష్ యువ గళం పాదయాత్రను అత్యంత విజయవంతం చేయాలని టిడిపి శ్రేణులను కోరారు. అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ వైసిపి ఎంపీ అవినాష్ రెడ్డి సిబిఐ నుండి తప్పించుకునే డ్రామాలు ఆ పార్టీకి నష్టాన్ని చేకూర్చుతుందని, తెలిసే ఆయన తల్లికి ఆరోగ్యం బాగాలేదని డ్రామాలు అన్నారు. జగన్ రెడ్డి, అవినాష్ రెడ్డి అక్రమ సంపాదన 2000 నోట్ల రూపంలో దాగి ఉందని, మార్పు సమయాన్ని సద్వినియోగం చేసుకోలేం అన్న సందేహంలో వారిరువురూ ఉన్నారని అన్నారు. అవినాష్‌కు అరెస్టు భయం లేకపోతే ఎక్కడ ఆసుపత్రిలో లేనట్లు, వైద్యం చేయించే స్తోమత లేనట్లు కర్నూల్ లోనే ఆయన తల్లిని ఎందుకు ఉంచారని ప్రశ్నించారు. అనంతరం ముఖ్యమంత్రి మనవాడే అభివృద్ధిలో వెనకడుగు గోడపత్రాలను విడుదల చేశారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులు హరి ప్రసాద్ ప్రొద్దుటూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవ చేయడం దేవుడిచ్చిన వరం : అమీర్‌బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని రహమతీయ కన్వెన్షన్ హాలు నందు పేద ముస్లిం మైనారిటీ చిన్నారులకు ఉచిత ఒడుగుల కార్యక్రమం జరిగింది. ఇందులో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బిఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ పేద ముస్లిం చిన్నారులకు సేవ చేయడం ఒక పుణ్య కార్యక్రమము అని గత 20 సంవత్సరముల నుండి మా తల్లిదండ్రులైన జనాబ్ అమీర్ జాన్ తాహిరునిసా జ్ఞాపకార్థం అమీర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది వేసవి కాలంలో పేద ముస్లిం మైనార్టీ చిన్నారులకు ఉచితముగా వడుగుల కార్యక్రమం జరిపించి అనంతరం వారికి మందులు బట్టలు గోధుమపిండి చక్కెర నెయ్యి ప్యాకెట్ పంపిణీ చేయడం జరుగుతుందని ఇలాంటి కార్యక్రమాలను పేద ధనిక అను బేధము లేకుండా సేవ చేయడం దేవుడిచ్చిన వరం లాంటిదని అమీర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వికాస్ హరి, తెలుగు రైతు నాయకుడు జి.లక్ష్మారెడ్డి, జలతోటి జయకుమార్, సి.యస్.నాసర్ ఆలీ, కోమ్మలపాటి సుబ్బరాయుడు, నరేంద్ర కుమార్, కొండా సుబ్బయ్య, కొండ్రెడ్డి జనార్దన్ రెడ్డి, గాజులపల్లి రాఘవ, నబీకోట శ్రీనివాసులు, వెంకటేష్ యాదవ్, రాయల్ కరిముల్లా, సయ్యద్ వలి, బుల్లెట్ నూరు, డాక్టర్ ఎజాస్, డాక్టర్ కరీముల్లా, ఇంతియాజ్, మైనుద్దీన్, పర్వీన్ బృందం తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సాంకేతిక సదస్సులో కేఎస్ఆర్ఎం అధ్యాపకుని ప్రసంగం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నాన్ యాంగ్ టెక్నో లాజికల్ విశ్వ విద్యాలయంలో సింగపూర్ వాట్ క్రియేటివ్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మే 10-12 వ తేదీలలో నిర్వహించిన 'అంతర్జా తీయ గ్లోబల్ సింపోసియంలో లోతైన అంతర్జాతీయ సహకారాలు' అనే అంశంపై కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో సహ ఆచార్యులుగా పనిచేస్తున్న పీ రాజేంద్ర కుమార్ ప్రసంగం చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విఎస్ఎస్ మూర్తి తెలి పారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి మాట్లాడు తూ అంతర్జాతీయంగా ఈ సహకారం వల్ల సాదారణ, నిర్దిష్ట ట్రస్ట్ ప్రాంతాలపై విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రాజెక్ట్‌లు, ఇంటర్న్షిప్‌లు, పారిశ్రామిక, పరిశో దన, అక్రిడిటేషన్ సంబంధిత సవాళ్లతో కూడిన అంశాలపై దృష్టి సారించేందుకు వేదిక అవుతుందని, తద్వార విద్యా సంస్థలకు పరిశ్రమలు, వృత్తిపరమైన సంస్థల మధ్య ఉత్ప్రేరకంగా సులభతర సహకార స్ఫూర్తిని పెంపొందడానికి సులభతరం అవుతుంది అని తెలిపారు. ఉత్తమ ప్రసంగం చేసిన రాజేంద్ర కుమార్‌ని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రిన్సిపాల్ డాక్టర్ విఎస్ఎస్ మూర్తి, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. అమరనాథ్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, వివిధ విభాగాల అధిపతులు అభినందించారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో వేలంపాటలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం నందు మంగళవారం జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శంకర్ బాలాజి, ఆలయ ఫిట్‌సర్సన్, ఆలయం మేనేజర్‌ల ఆధ్వర్యంలో భక్తులు సమర్పించుకున్న కానుకలను గంటలు, బియ్యం బహిరంగ వేలంపాటలను నిర్వహించారు. బియ్యం 2500కేజీలు రూ.28 చొప్పున 2800, గంటలు 2500 కేజీలు 580 రూపాయలు రూ.1లక్ష 45వేలు వచ్చినట్లుగా ఆలయం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో దివంగత మఠాధిపతులు కుమారులు వారి సిబ్బంది, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాలకు విద్యార్థినుల ఎంపిక

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక వైఎస్‌విఆర్ఎమ్ కళాశాల నుంచి జగనన్న ఆణిముత్యాల పథకం కింద ఇద్దరు విద్యార్థినీలు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ వెంకట సుబ్బయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలు వెన్నపూస రేఖ సీఈసీ విభాగంలో అలాగే ఎల్ మోహనరూప హెచ్‌ఈసీ విభాగంలో పులివెందుల నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన నేపథ్యంలో జగనన్న ఆణిముత్యాల పథకం కింద ఒక్కో విద్యార్థిని రూ.15వేలు చొప్పున నగదు పురస్కారాన్ని ఈ నెల 25వ తేదీన కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చేతుల మీదుగా అందజేస్తామన్నారు. అదే రోజు విద్యార్థినిల తల్లిదండ్రులకు సన్మానం ఉంటుందన్నారు. ప్రతిభ సాధించిన విద్యార్థినిలను ప్రిన్సిపల్ సుబ్బయ్య అభినందించారు.

జిల్లాస్థాయిలోనూ రేఖ ప్రతిభ: స్థానిక వైఎస్‌విఆర్ఎమ్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వెన్నపూస రేఖ నియోజకవర్గస్థాయితో పాటు జిల్లా స్థాయిలో కూడా ప్రతిభ చూపారు. ఆ మేరకు జగనన్న ఆణిముత్యాల పథకం రేఖకు ఈ నెల 27వ తేదీన కడపనగరంలో రూ.50వేలు నగదు పరస్కారాన్ని అందుకోనున్నట్లు ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య తెలిపారు.

అసైన్‌మెంట్ కమిటీలో దళిత సంఘ నాయకులకు అవకాశం కల్పించాలి

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ తాలూకాలో జరగబోయే అసైన్మెంట్ కమిటీలో రిజిస్టర్ దళిత సంఘ నాయకులకు అవకాశం కల్పించాలని, బద్వేల్ రెవెన్యూ డివిజన్ అధికారికి మంగళవారం దళిత సంఘం నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. బద్వేల్ తాలూకాలో దళితులకు చెందిన భూములు, ఇండస్థలాలు అన్యక్రాంతమవుతున్నాయని వాటిని పరిష్కరించేందుకు దళిత సంఘం నాయకులకు అవకాశం కల్పించాలని, దళితుల భూములు అసైన్మెంట్ కమిటీలో పెట్టి న్యాయం చేసే విధంగా వారు ఆర్డీఓని కోరడం జరిగింది. ఆయన స్పందిస్తూ ఈ విషయంపై అధికారం దృష్టికి తీసుకుపోయి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి కోఆర్డినేటర్ ముల్లపాటి పిచ్చయ్య, మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యవర్గ కార్యదర్శి పడిగే వెంకటరమణ, పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి బద్వేల్ మండల అధ్యక్షులు నాగిపోగు ప్రసాద్ తదితరు పాల్గొన్నారు.

చవలమూడి శంకర్‌ను పరామర్శించిన రెడ్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం మాసాపేటకు చెందిన తెదేపా సీనియర్ నేత స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు వీరాభి మాని, నా చిరకాల మిత్రు డు చవలమూడి (మాసా పేట) శంకర్ అనారోగ్యంతో కడప నగరంలోని లైఫ్ లైన్ ఆసుపత్రిలో చికిత్స పొంది మాసాపేటలోని స్వగృహానికి చేరుకున్నారు. తెదేపా ఆవిర్భావ రాష్ట్ర సీనియర్ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మంగళవారం మాసాపేట శంకర్‌ను పరామర్శిం చి, ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. గత విషయాలను గుర్తు తెచ్చుకొని పలు విషయాలపై, రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మాసాపేట శివ, ఐ టీడీపీ ప్రతినిధి బరకం హరిబాబు పాల్గొన్నారు.

నాపరాయి పరిశ్రమకు ఉపశమనం

ఎంపీ అవినాష్ సహకారం- ముఖ్యమంత్రి ఆదేశానుసారం తగ్గిన రాయల్టీ ఫీజుల భారం: ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాయల్టీ ఫీజుల వసూలు విషయంలో ఓ కాంట్రాక్టు సంస్థకు అధికారాలను కట్టబెట్టిన నేపథ్యంలో నాపరాయి పరిశ్రమ తల్లడిల్లిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి వ్యాపారులతో కలిసి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గనులు భూగర్భశాఖ ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి సమస్యను విన్నవించిన నేపథ్యంలో కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి సహకారంతో సమస్య ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సంక్షోభంలో కూరుకుపోతున్న నాపరాయి పరిశ్రమకు కాస్త ఉపశమనం లభించిందని చెప్పవచ్చు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయ ఆవరణంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డిలను నాపరాయి వ్యాపారులు దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఎమ్మెల్యే కాంట్రాక్టు సంస్థ జిల్లా పర్యవేక్షకులతో రాయల్టీకి సంబందించి ఇతరత్రా వాటిపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే సంక్షోభం దిశగా అడుగులు వేస్తున్న నాపరాయి పరిశ్రమపై రాయల్టీ ఫీజుల పెంపుదల అధికంగా మారినందున తాము ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తెచ్చి యజమానులపై భారాన్ని తగ్గించగలిగామని వివరించారు. కడప ఎంపీ అవినాష్‌రెడ్డి సహకారంతో సమస్యను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో కాంట్రాక్టు సంస్థకు తగు ఆదేశాలు జారీ అయ్యాయని గుర్తుచేశారు. ఫలితంగా కన్సల్‌టేషన్ ఫీజు రూ.110 రద్దయిందని వివరించారు.

ముఖ్యమంత్రికి ఎర్రగుంట్ల ప్రాంతంపై ఆపేక్ష ఉన్న కారణంగానే ఇది సాధ్యమైందని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గోడరాళ్ల రవాణాపై పూర్తిగా రాయల్టీ ఫీజు రద్దయిందని తెలిపారు. సమావేశంలో నాపరాయి యజమానులు జక్కు చెన్నకృష్ణారెడ్డి, నిడిజువ్వి రాజారెడ్డి, వాయునందన్‌రెడ్డి తదితరులు రాయల్టీ భారాన్ని తగ్గించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే, ఎంపీ, సీఎంలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ మండల ఇన్‌చార్జి మూలె సురేంద్రారెడ్డి కూడా పాల్గొన్నారు.

నగరిగుట్టలో ఉద్రిక్తత

ఒకరిపై ఒకరు వేటకొడవళ్లతో దాడి
ఒకరి పరిస్థితి విషమం- కడపకు తరలింపు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని నగరి గుట్ట ప్రాంతంలో మంగళవారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నా యి. అదే ప్రాంతానికి చెందిన ఇరువురు వ్యక్తులు హత్యాయ త్నానికి ప్రయత్నించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో కడపకు తరలించినట్లు తెలిసింది. వివరాలిలా వున్నాయి. నగరిగుట్టలో వినోద్, రత్నాకుమార్‌లు నివాసముంటున్నారు. వీరి మధ్య డబ్బుల తగాదా ఉంది. ఈ విషయమై ఇరువురి మధ్య మాటామాట పెరిగి గొడవకు దారితీసింది. ఈ క్రమంలో రత్నకుమార్‌పై వినోద్ వేటకొడవలితో దాడికి యత్నించాడు. ఈ విషయం తెలుసుకున్న రత్నకుమార్ వినోద్ చేతిలోని వేటకొడవలి లాక్కున్నాడు. ఆ వేటకొడవలితో వినోద్‌పై దాడి చేశాడు. ఈ ఘటనలో వినోద్ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో వినోద్‌ను మొదట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించారు. ఈ దాడి సంఘటనలో భాగంగా గాయపడిన వినోద్ వర్గీయులు రత్నాకర్‌కు చెందిన బైకులు, ఇంటిని ధ్వంసం చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శాంతిభద్రతలు అదుపుతప్పడంతో పోలీసులు నగరిగుట్ట ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ప్రజలందరు రాజ్యాంగపరంగా నడుచుకోవాలి:సీఐ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రజలందరు రాజ్యాంగ పరంగా నడుచు కోవాలని త్రీ టౌన్ సీఐ నారాయణ యాదవ్ పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక గౌరవ సలహాదారులు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్‌లో భాగంగా విధ్యార్దులు సమ్మర్ ఫీల్డ్ విజిట్‌లో భాగంగా త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ నారాయణ యాదవ్ మాట్లాడుతూ పోలీసులు 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటారని, అవసరమైన వారు ఏ క్షణంలో అయిన 100కు ఫోన్ చేసిన త్వరితగతిన స్పందిస్తామని అన్నారు. అదేవిధంగా ఈ రోజుల్లో ఆర్థిఖ నేరాల పట్ల, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దొంగతనాలను నివారించడంలోను, ఈవ్ టీజింగ్ నుంచి అమ్మాయిలను కాపాడటంలోను పోలీసులు ముదుంటారని అన్నారు. ఎవరైన మార్ఫింగ్ ఫోటోలతో బెదిరిస్తే పోలీసుల సహాయం కోరాలని ఓటీపీలు ఎవరికి చెప్పొద్దని సూచించారు. అవసరమైన సమయంలో మహిళలు దిశ యాప్‌ను ఉపయోగిం చుకోవాలని అన్నారు. తర్వాత పోలీస్‌స్టేషన్‌లో ఉన్న వైర్‌లెస్ సిస్టం ఎలా పనిచేస్తుంది, ఎఫ్ఐఆర్‌ను ఎలా నమోదు చేస్తారో విధ్యార్దులకు వివరించారు. సమాజం గురించి విధ్యార్దులకు అవగాహణ పెంచుతున్న జనవిజ్ఞాణ వేదికకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్; ప్రధాన కార్యదర్శి సునీత, లాయర్ హరిత, కోఆర్డినేటర్స్ అక్షయ, హాసిని, యోచిత, జాహ్నవి, జావీద్, దస్తగిరితో పాటు విధ్యార్దులు పాల్గొన్నారు.

కొత్తపల్లె ప్రజలకు తాగునీటిని అందించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని త్రాగునీటి పైప్‌లైన్ లీకేజీలు అనేక చోట్ల ఉన్నాయని, వాటిని సరిచేసి ప్రజలకు శుభ్రమైన నీటిని అందించాలని ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ ఆధ్వర్యంలో సమితి సభ్యులు సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సంధర్భంగా షరీఫ్ మాట్లాడుతూ పైప్‌లైన్ లీకుల వల్ల ఆ నీటిలో పందులు, కుక్కలు, పశువులు, దొర్లాడుతూ ఆ నీటిలో మలమూత్ర విజర్జనలు చేయడంతో ఈ మురికి నీరుగా మారుతుందని అన్నారు. ఈ వాటర్ ట్యాంక్ వద్ద పైపులలో లీకేజీ నీరు వచ్చి మురికి నీరు నిలబడి పాచిపట్టి ఉన్నదని, ఈ నీరు త్రాగునీటి పైప్‌లైన్‌లో కలిసే అవకాశం ఉందని, ఈ కలుషితమైన మురికి నీరు కొత్తపల్లె పంచాయతీ ప్రజలు త్రాగితే అనేక అంటురోగాలు ప్రబలి ప్రజలు ఇబ్బందులకు గురౌతారని అన్నారు. సర్పంచ్ శివచంద్రారెడ్డి స్పందించి వెంటనే శుభ్రం చేయిస్తామని, కొత్తపల్లె ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని ఇస్తామని హామీ ఇచ్చారు.

పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పౌర గ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూలులో మంగళవారం నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో భాగంగా ప్రొద్దుటూరు అటవిశాఖ సిబ్బంది కె.రమాదేవి, బి.ఈశ్వరమ్మలు విచ్చేసి విధ్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, వాయి కాలుష్యం, ప్లాస్టిక్ వాడకంపై నివార ణ చర్యలు గురించి అవగాహణ కల్పించారు. పర్యావరణ అనుకూ ల అలవాట్లు ప్రాముఖ్యత గురించి విధ్యార్థులతో ప్రతిజ్ఞ చేయిం చారు. విశ్రాంత తెలుగు పండితులు వియం భాస్కర్ రాజు విధ్యార్థులకు లక్ష్యసాధన, గురుభక్తి ఆదర్శం, భారతంలో ఏకలవ్య డు అతని జీవితం గురించి విధ్యార్థులకు వివరించారు. విశ్రాంత వైమానిక దళ ఇంజనీర్ వెంకటకొండయ్య గ్రామర్ భోధించారు. యోగా టీచర్ వెంకటసుబ్బమ్మ విధ్యార్థులకు యోగా తరగతులు నిర్వహించారు. చెస్ కోచ్ తేజస్ బేస్ క్యారంబోర్డు ఆటలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, హైస్కూల్ సిబ్బంది, విధ్యార్థులు పాల్గొన్నారు.

మీడియాపై దాడి హేయనీయం

విశాలాంధ్ర- వేంపల్లె: కర్నూలులో మీడియాపై వైసీపీ అనుచరులు దాడి చేయడం హేయ మనీయమని టీడీపీ నాయకులు షబ్బీర్, బాలస్వామిరెడ్డిలు పేర్కొన్నారు. వేంపల్లెలో మంగళ వారం వారు విలేకరులతో మాట్లాడుతూ కర్నూలులో విశ్వభారతి ఆసుపత్రి వద్ద వార్త కవరేజి కోసం వెళ్లిన మీడియా ప్రతినిధులను విచక్షణా రహితంగా భౌతికదాడులకు తెగబడటం చట్టరీత్యా నేరమ న్నారు. బాధ్యతగా వ్యవహరిస్తున్న మీడియా పట్ల దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



రాష్ట్ర అభివృద్ధిలో వాలంటరీల సేవలు అభినందనీయం: ఎంపి

విశాలాంధ్ర -సుండుపల్లె : రాష్ట్ర అభివృద్ధిలో వాలంటీర్ల సేవలు వర్ణాతీతం అని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆర్కె పార్టీ అమర్నాథరెడ్డి, ఎమ్మెల్యే మల్లికార్జున రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలానికి సమీపం లోని ఓ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వాలంటరీల సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలందరికీ నవరత్నాలు అందిం చాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కన్న కలలను వాలంటీర్లు నెరవేరుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. వాలంటరీలు మరింత ఉత్సాహంతో పనిచేసే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు పాటు పడాలని కోరారు. వాలంటర వ్యవస్థ సచివాల య వ్యవస్థ ఇలాగే కొనసాగా లంటే మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గెలిపించు కోవాలని పిలుపు నిచ్చారు. తెలుగుదేశం పార్టీ గెలిస్తే జన్మభూమి కమిటీలు తప్ప ఏ ఒక్కరు బాగుపడిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏ విధంగా అయితే రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిచిందో అదే విధంగా ఇప్పుడు కూడా రాష్ట్ర అభివృద్ధి పథంలో నడుస్తోందని తెలియపరిచారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన వాలంటరీలను సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇస్మాయిల్,ఎంపీపీ రాజమ్మ, సర్పంచ్ ఆకుల శ్రీనివాసులు, కో ఆప్షన్ మెంబర్ కలీం భాష, వైకాపా నాయకులు శివారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మైనార్టీ నాయకు లు రహీం భాష, తాసిల్దార్ మహబూబ్ జాన్ ఎంపీడీవో రామ చంద్ర రామచంద్ర రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు సురేష్ బాబు,శ్రీనాథ్ రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురిలో ఆ ఒక్కరు.. ఎవరు.!

- తెర ముందు ఇద్దరు.. తెర వెనక ఒకరు - టిడిపి టికెట్ కోసం త్రిముఖ పోరు
- సీనియర్లతో పాటు జూనియర్లు పోటీకి సిద్ధం
- ఎన్నికలకు ఏడాది సమయం ఉన్నా.. ఇప్పటినుంచే ఎత్తులు పై ఎత్తులు
- రాజంపేటపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర -రాజంపేట: సాధారణ ఎన్నికలకు ఇంకా ఏడాదికి పైనే సమయం ఉన్నా.. రాజంపేట రాజకీయం రంజుగా సాగుతోంది. టికెట్ రేసులో ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. ఈసారి ఎన్నికలకు సీనియర్లతోపాటు జూనియర్లు సైతం అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు పోటీ పడుతున్నారు. అధికారంలో ఉన్న లేకున్నా పార్టీని అంటిపెట్టుకొని ఉండడం ఒక ఎత్తైతే, క్షత్రియ వర్గంలో బలమైన నేతగా ముద్ర పడిన చమర్తి జగన్మోహన్ రాజు కు తప్పనిసరిగా పార్టీ అధినేత అసెంబ్లీ సీటు కేటాయిస్తారని అనుచర వర్గం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక టిడిపి సీనియర్ నేత నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు కు కూడా టికెట్ ఢోకా లేదని ఆయన అనుచర వర్గం ధీమాగా ఉన్నారు. వీరితో పాటు మరొక నేత అసెంబ్లీ టికెట్ కోసం తెర వెనక ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆది నుంచి చమర్తి కుటుంబం టిడిపి నే అంటిపెట్టుకొని ఉండడం, అధికార పార్టీ వైఫల్యాలను ఎత్తి చూపుతూ..ప్రజా సమస్యల పరిష్కారము లో ముందుండడం ఆయనకు కలిసి వచ్చే అంశంగా కనిపిస్తోంది. అంతేకాకుం డా నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ తనదైన శైలిలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ కార్యకర్తలను కలుపుకుంటూ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల చెంగల్ రాయుడు అంకిత భావం.. శ్రేణులకు వెన్ను దున్నగా నలిచే గుణం ఉండడంతో ఆయన వర్గం ధీమాగా ఉంది. అధినేత చంద్రబాబు నాయుడు రాజంపేట నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎప్పటికప్పుడు నేతల పనితీరుపై నివేదికలు తెప్పించుకోవడం జరుగుతుందని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. టికెట్ కోసం తెర మీద ఇద్దరు నేత లు పోటీ పడు తున్న.. తెర వెనక మరొక నేత తనదైన శైలిలో అధిష్టా నం వద్ద చక్రం తిప్పుతుండడం టిడిపి శ్రేణుల్లో ఉత్కంఠ రేపుతోం ది. అన్నమయ్య జిల్లా రాజంపేటలో తెలుగుదేశం పార్టీలో రాజకీయాలు రసవత్తంగా మారాయి. సాధారణ ఎన్నికలకు ఇంకా ఏడాదికి పైనే సమయం ఉంది. ముఖ్యంగా పార్లమెంట్ కేంద్రమైన రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయం రంజుగా సాగుతోంది. ఈసారి ఎలాగైనా టిడిపి టికెట్ దక్కించుకుంటే గెలుపు సులువుతుందన్న ధీమాలో సీనియర్లు, జూనియర్లు అన్న తేడా లేకుండా ఆశావాహులు అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు పోటీ పడుతున్నారు. ఇప్పటివరకు రాజంపేట అసెంబ్లీ సీటును ఆశిస్తున్న వారిలో ప్రధానంగా క్షత్రియ వర్గానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, సీనియర్ నాయకుడు చమర్తి జగన్మో హన్ రాజు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు పోటీలో ఉన్నట్లు కార్యకర్తలు పేర్కొంటున్నారు. వీరితోపాటు మరొక నాయకుడు తెర వెనక టికెట్ కోసం ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఆది నుంచి టిడిపి నే అంటిపెట్టుకొని రాజకీయంగా ఎత్తు పొల్లాలను చవిచూసిన నేతలు పోటీలో నిలిచేందుకు ఆసక్తి చూపుతు న్నారు. అధికారంలో ఉన్న, లేకున్నా పార్టీనే అంటిపెట్టుకొని ఉండడం..సామాజిక, క్షత్రియ వర్గంలో బలమైన నేతలగా ముద్ర పడడం.అపార రాజకీయ అనుభవం కలిగిన ఇద్దరు నేతలకు ఈసారి అధినేత సముచిత స్థానం కల్పించి అసెం బ్లీ టికెట్ కేటాయిస్తారని ఆ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. జగన్మోహన్ రాజు చేపడుతున్న కార్యకలాపాలు కూడా అసెంబ్లీ బరిలో నిలిచేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా గోచరిస్తోంది. వేదిక ఏదైనా ప్రత్యక్షంగా, పరోక్షంగా తన మనోవాంఛను బహిర్గతం చేస్తూనే ఉన్నారని పరిశీలకులు భావిస్తున్నా రు. 2019 ఎన్నికల్లో పోటీలో నిలిచి ఓటమిని చవిచూసిన బత్యాల చెంగల్ రాయుడు కూడా నియోజకవర్గ ఇన్చార్జిగా కొనసాగుతూ పోటీలో ఉన్నారు. ఈసారి కూడా బత్యాలకే అధిష్టానం అసెంబ్లీ టికెట్ కేటాయిస్తుందనే ధీమాతో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం జరుగుతోందని అనుచర వర్గం పేర్కొంటున్నారు. వీరితో పాటు తెర వెనక టికెట్ కోసం ఆశిస్తున్న నేతకు కూడా కాపు, సామాజిక వర్గాల బలం కూడా అధికంగానే ఉన్నట్లు తెలుస్తోంది.ఇటువంటి తరుణంలో అధినేత చంద్రబాబు నాయుడు కూడా నూతన అన్నమయ్య జిల్లా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుండడం, ఈసారి కొత్తవారికే అవకాశం ఇస్తారనే ప్రచార నేపథ్యంలో రాజంపేటలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కుతోంది.



చేపల వేటకు వెళ్లి నీట మునిగిన తల్లి, బిడ్డ రక్షించిన స్థానికులు

విశాలాంధ్ర-మదనపల్లి: చేపల వేటకు వెళ్లి తల్లి, బిడ్డ నీటమునిగి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మదనపల్లి మండలంలో మంగళవారం జరిగిన ఘటనపై పోలీసులు కథనం ఇలా ఉంది..మదనపల్లి పట్టణంలోని కురవంక లో కాపురం ఉంటున్న ఆటో డ్రైవర్ రమణ భార్య రమణమ్మ40, ఆమె కుమార్తె లక్ష్మీ ప్రసన్న17, స్థానిక బసినికొండ బైపాస్ రోడ్డు పక్కన ఉన్న రెడ్డ చెరువులో చేపల వేటకు వెళ్లారు. చేపలు పడుతూ ఉండగా ప్రమాదవశాత్తు ఇద్దరూ నీట మునిగారు. గమనించిన స్థానికులు వారిని రక్షించి108కు సమాచారం అందించ డంతో.. అమర, వాణి తల్లీ, బిడ్డను వెంటనే స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు మేరుగయినా వైద్యం అందిస్తున్నారు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అత్తిరాల గిరి ప్రదక్షిణలో పాల్గొనండి

విశాలాంధ్ర -రాజంపేట: పవిత్ర పుణ్యక్షేత్రమైన అత్తిరాల లో జూన్ 3వ తేదీ పౌర్ణమి గడియలు సందర్భంగా నిర్వహించే గిరి ప్రదక్షిణలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరని గిరి ప్రదక్షిణ భక్త మండలి కోశాధికారి నంద కిషోర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్తిరాల గిరి ప్రదక్షిణ భక్త మండలి ఆధ్వర్యం లో గత సంవత్సరం కార్తీక మాసంలో ప్రారంభించిన గిరి ప్రదక్షిణ కార్యక్రమం ప్రతి పౌర్ణమికి జనాదరణ పొందు తూ స్వామి ఆశీస్సులు పొందుతున్నారని ప్రదిక్షణలో పాల్గొనే భక్తులకు దారి మధ్యలో గల వినాయక స్వామి గుడిలో రవి ఆచారి తీర్థపానీ యాలు స్వంత ఖర్చులతో భక్తులకు అందిస్తున్నారన్నారు.భక్త మండలి ఆధ్వర్యంలో గోవిందస్వామి ఆశ్రమంలో భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు అలాగే ఆలయ చైర్మన్ వెంకట సుబ్బారెడ్డి అన్ని విధాలుగా సహకరిస్తున్నట్లు కమిటీ అధ్యక్ష, కార్య దర్శులు సిద్ధ లింగారెడ్డి, పోకల ప్రభాకర్ మరియు సభ్యు లు యు పి రాయుడు, సుబ్రమణ్యం నాయుడు, బాల కృష్ణా రెడ్డి, నాగభూషణం రాజు సమావేశమై తెలిపారు.

విద్యార్థినులకు ఆటలపోటీలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి శాఖ గ్రంథాల యం ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరాల ఏర్పాటలో భాగంగా జడ్పీ హై స్కూల్ నందు నిర్వహిస్తున్న శిబిరం లో మంగళవారం విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాస రచన, పరుగు పందెం పోటీలు నిర్వహించినట్లు గ్రంథా లయ నిర్వహకులు రెడ్డి శేఖర్ తెలిపారు. చిత్రలేఖనం . ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జూన్ 11వ తేదీన బహుమతుల ప్రధానం చేయనున్నట్లు తెలిపారు . నేడు బుధవారం క్యారమ్స్ చెస్ వేమన పద్యాలు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

ఘనంగా నల్లారి అమర్నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు : తెలుగుదేశం పార్టీ యువ నేత నల్లారి అమర్నాథ్ రెడ్డి 32వ జన్మదిన వేడుకలను కలికిరి అమర్నాథ్ రెడ్డి భవన్ లో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కుమారుడు టిడిపి యువ నాయకుడు నల్లారి అమర్నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నిజాముద్దీన్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి నాయకులు కార్యకర్తలు పంచుకొని ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, మాజీ సర్పంచ్ అంజమ్మ మాజీ ఎంపీటీసీ జనార్దన్ గౌడ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆగస్ట్ ఈశ్వర్ నాయకులు శ్రీనివాస్ వర్మ, సనావుల్లా, విజయ్ కుమార్ రెడ్డి, ముస్తఫా హజరత్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టౌన్ షిప్ కరపత్రాలు విడుదల చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల అభివృద్ధి కార్యాలయ ప్రాం గణంలో అన్నమయ్య అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (అడా) అధ్వర్యంలో నూతనంగా నిర్మిం చబోయే జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ కరపత్రాలను మంగళ వారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అడా ఛైర్మన్ గురుమోహన్, ఓబులేసు నందన్, పంజం సుకుమార్ రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, పాలెంకోట రత్నమ్మ, ఎంపిటిసిలు బండారు మల్లికార్జున,నూక మహేశ్వర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలోని సర్వరుగ్మతలకు పుస్తకాలే ఔషధాలు

విశాలాంధ్ర-మదనపల్లి: మరో గ్రంథాలయ ఉద్య మంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మోటార్ సైకి ల్ మీద పర్యటిస్తూ కలెక్ట ర్లకు, సబ్-కలెక్టర్లకు విన తి పత్రాలందిస్తూ వస్తున్న రచయిత మంచి కంటి వేంకటేశ్వరరెడ్డి మంగళవారం నాడు మదనపల్లెను సందర్శించారు. మొదట ఆయన మదనపల్లె సాహితీ మిత్రులతో బాటు సబ్-కలెక్టర్ కార్యాలయంలో సబ్-కలెక్టర్ మురళిని కలిసి రాష్ట్రంలోని గ్రంథాలయాలను బలోపేతం చేయాలని తద్వారా పాఠకుల ను ఆకర్షించి సమాజంలో విజ్ఞానాభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. తదుపరి ఆయన మదనపల్లి గొల్లపల్లి క్రాస్ లో ఉన్న జిల్లా గ్రంథాల యంలో మదనపల్లి సాహితీ మిత్రులను, పాఠకులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమం చివరలో మదనపల్లి సాహితీ మిత్రులు ప్రజా చైతన్య స్రవంతి, అన్నమయ్య జిల్లా అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో మంచికంటి వారిని దుశ్శాలువా పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రజా చైతన్య స్రవంతి అధ్యక్షుడు గొల్లపూడి తిరుపతిరావు, జ్ఞానోదయ పాఠశాల అధినేత శ్రీ కామకోటి ప్రసాద్, ప్రముఖ కథా నవలా రచయిత టిఎస్ఏ కృష్ణమూర్తి, అన్నమయ్య జిల్లా అరసం ప్రధాన కార్యదర్శి కవితశ్రీ, ప్రముఖ రచయిత వేంపల్లి సికిందర్, లైబ్రరీ కమిటీ సభ్యుడు లింగాల యుగంధర్, నాగభూషణం, లైబ్రేరియన్ వసంత తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు పెంపు పేదలపై పెనుభారం : టీడీపీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ప్రతి సంవత్సరం విద్యుత్ చార్జీలు పెంచి పేదలపై పెను భారం మోపి నిలువు దోపిడీ చేస్తూ, వేసవి సీజన్ లో విద్యుత్తు కోతలు విధించి సాంకేతిక కారణాలు చెప్ప డం జగన్ చేతగానితనానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శ నాస్త్రాలు సంధించారు. విద్యుత్తు కోతలకు, పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు నాయకత్వంలో మంగళవారం ఉదయం ముష్టేరు సమీపంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టిడిపి కార్యకర్తలు నాయకులు జెండాలు పట్టుకుని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్తు కొతలతో ప్రజలు అల్లాడిపోతున్నా రన్నారు. ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల పైన వ్యవసాయ రైతుల పైన రూ 57.18 కోట్ల రూపాయలు అదనపు భారం మోపి నిలువు దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్తు సంస్థలతో చేసుకున్న ఒప్పందాల ప్రకారం సోలార్ విండో పవర్ ను కొనుగోలు చేయకుండా కమిషన్ల కోసం బహిరంగ మార్కెట్లో యూనిట్ కు పది రూపాయలు పైగా కొంటూ రోజుకు 10 కోట్ల రూపాయలు భారం మోపుతున్నారని విమర్శించారు. పెంచిన చార్జీలు వెంటనే తగ్గించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నీలకంఠయ్య, వెంకటేశ్వరరాజు, నాయుడోరి రమణ,పులెల రమేష్ బాబు, కమతం నాగరాజ, కొమ్మా శివ, గడికోట సుబ్బరాయుడు, ముక్కర శంకరయ్య, పందేటి వెంకటరామరాజు, యామల సిద్దేశ్వర, వల్లెపు శివకుమార్, పోతురాజు నవీన్, నార్జాల హెమ్ రాజ్, హస్తి సుప్రజ,పోకల మణి, చంద్రశేఖర్ రాజు, తేనెపల్లి చిన్న, ఆకేపాటి సుకుమార్ రెడ్డి, అనితాదీప్తి, జయచంద్ర, వలిమి కుమార్, రాజశేఖర్, ఇందిరా తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యుత్తు ఏఇ యోగానంద్‌కు వినతిపత్రం అందజేసి నిరసన కార్యక్రమాన్ని విరమించారు.

విద్యుత్ అధికారులతో సమీక్షించిన ఎస్ఈ

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: రాయ చోటి ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ కార్యాలయం నందు కడప సర్కిల్ సూపరెం టెండింగ్ ఇంజనీర్ శ్రీ వి.రమణ గారు ప్రభుత్వం చేపట్టిన పథకాలైన గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్న కాలనీ మరియు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల పైన సమీక్ష సమావేశం నిర్వ హించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. రెవిన్యూ కలెక్షన్స్ పైన సమీక్ష చేసి తగిన సూచ నలు ఇవ్వడం జరిగినది. ఈ సమావేశంలో డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ వై. చంద్ర శేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్స్, అసిస్టెంట్ ఇంజనీరింగ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. సమీక్ష సమావేశం అనం తరం రాయచోటి సబ్ స్టేషన్ పరిశీలించి సిబ్బంది కి తగిన సూచనలను ఇచ్చారు. ఆలాగే ఫీల్డ్ లో పని చేసీ సిబ్బంది కి ప్రమాదాలు జరుగ కుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.

నేటి నుండి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-పీలేరు: నేటి నుండి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమవుతా యని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై.వెంకట్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడు తూ తమ కళాశాల పరీక్ష కేంద్రంలో 1087 మంది విద్యార్థులు పరీక్షలు వివిధ సబ్జె క్టులలో రాసేందుకు హాజరవ్వనున్నారని ఆయన పేర్కొన్నారు. ఇంటర్ విద్యా మండలి ఆదేశాను ప్రకారం సీసీ కెమెరాల నిఘా నీడలో 144సెక్షన్ అమల్లో ఉంటూ పరీక్షలు పకడ్బందీగా నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు. తమ కళాశాల పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరిం టెండెం ట్గా శివనారాయణరెడ్డి, డిపార్ట్మెంటల్ అధికారిగా గౌస్‌బాషా వ్యవహరించనున్నారని తెలిపారు.

ఎంఈఓను సస్పెండ్ చేయాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణం నందు ఎటువంటి ప్రభుత్వ అను మతులు లేకుండా నడుస్తు న్నటువంటి ఢిల్లీ పబ్లిక్ పాఠశాలపై చర్యలు తీసు కోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు. లవకుమార్, కోటేశ్వరరావు పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న, పిఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకు రవీంద్ర లు డిమాండ్ చేశారు. స్థానిక అన్నమయ్య జిల్లా కేంద్రం రాయ చోటి పట్టణంలో ని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు, పిఆర్ఎస్ ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలని నిరసన

విశాలాంధ్ర- రామాపురం: విద్యుత్ చార్జీలు తగ్గించాలని విద్యుత్ కోతలు ఎత్తివేయాలని రామా పురం మండల తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రవి కుమార్ రెడ్డి .క్లస్టర్ ఇంచార్జ్ రామకృష్ణ గౌడ్ రామపురం మండల తెలుగు యువత అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం రామాపురం విద్యుత్ ఉపకేంద్రం వద్ద నిరసన తెలియజేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాయచోటి నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆదేశాను సారము తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అంతా ఈ నిరసన కార్యక్ర మం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్య రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నదను వారు తెలిపారు. వేసవికాలంలో రాత్రివేళ విద్యుత్ కోతలు విధించి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి విద్యుత్ ఛార్జీలు తగ్గించి కోతలు ఎత్తివేయా లని డిమాండ్ చేశారు. రైతులు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పుడున్న పాత పద్ధతిని అమలు పరిచి పాత చార్జీలనే కొనసాగించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు గాలివీటి నరేంద్ర కుమార్ రెడ్డి. మహబూబ్ బాషా. బాలయ్య. వెంకటరమణ. సుభాన్ భాష. సుబ్బరాయుడు గణపతి బిసి సెల్ కార్యదర్శి భవనం వెంకటరామిరెడ్డి జయరామిరెడ్డి. సహదేవ రెడ్డి వై రాజారెడ్డి. ఎం ఎల్ వెంకటరామిరెడ్డి. బాబు. రాజారావు లక్ష్మిరెడ్డి. వెంకటరమణ శ్రీనివాసులు బండారు వెంకటేశు వెంకటయ్య గణేష్ పాల్గొన్నారు.

రెండు లారీలు ఢీ

విశాలాంధ్ర-రామపురం : కర్నూలు - చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండ లం చిట్లూరు పంచాయతీ ఆదర్శ పాఠశాల సమీ పంలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆగి ఉన్న సిమెంట్ లారీని మరో సిమెంట్ లారీ ఢీకొనడంతో సిమెంట్ లారీ బోల్తా పడిందనీ ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీ సులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎర్రగుంట్ల చెందిన ఏపీ04 టీడబ్ల్యు 5860 నెంబర్ గల సిమెంట్ రోడ్డుతో దేవపట్లకు వెళుతుండగా మార్గ మధ్యయానికి రాగానే రామపురం మండలం .ఆదర్శ పాఠశాల సమీపంలోని లారీ నిలబెట్టి ఉండగా ఎందుకు వైపున నుంచి ఎర్రగుంట్ల నుంచి బెంగళూరు వెళ్తున్న ఏపీ04 యుఎ 24 88 నెంబర్ గల సిమెంట్ లారీ మార్గమధ్యనికి రాగానే ఆగి ఉన్న లారీని ఢీకొంది. ఈ సంఘటనలో నిలబడి ఉన్న సిమెంట్ లారీ బోల్తా నుజ్జునుజ్జయింది. ఢీకొన లారీ సైడ్ వెళ్ళింది సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని. ప్రమాదాల గురించి పరిశీలించారు. ఈ సంఘటనలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సిమెంట్ బస్తాలు చోరీకి చేసినట్టు డ్రైవర్ చంద్రశేఖర పోలీసులకు చెప్పినట్లు తెలిపారు. రెండు లారీల్లో ఉన్న డ్రైవర్ క్లీనర్ లకు ఎలాంటి గాయాలు లేదు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణపై తాసిల్దార్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబే పల్లె మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్ర మణ పై తాసిల్దార్ మహేశ్వరి బాయ్ కి గ్రామ నాయకుడు ఎం కోటేశ్వర్ రెడ్డి మంగళవారం ఫిర్యాదు చేశాడు. తన పొలం సర్వే నంబర్ 196 లో కంప చెట్లు రాళ్లు తొలగిస్తుంటే కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని ఆక్రమించారని తప్పుడు ఫిర్యాదు చేశారని తెలియజేశారు. వైసిపి నాయకులు అధికారం ఉందని బురద జల్లే రాజకీయాలు మానుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడాల న్నారు. వైసీపీ పార్టీకి చెందిన వారే ప్రభుత్వ భూములు చెరువులు ఆక్రమించు కొని బోర్లు వేసి తోటలు వేశారన్నారు. గ్రామం లోని 745 ,201 ,229 సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూములు ఆక్రమించి కొండ లు గుట్టలు చదును చేసి కంచవేశారన్నారు. ఈ ప్రభుత్వ భూముల ఆక్రమణ పై పూర్తిస్థాయిలో విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

పశు పునరుత్పత్తిలో నూతన ఒరవడి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పశు పునరుత్ప త్తిలో పశు వైద్య శాఖ నూతన వర వడి సృష్టించిం ది. డాక్టర్ కృషి ఫలిం చింది. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పిండ మార్పిడి విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని పశువైద్యాధికారి ప్రతాప్ పేర్కొన్నారు. ఏడు రోజులు వయసు ఉన్న పుంగనూరు జాతి పిండాన్ని శెట్టిగుంట గ్రామంలోని హరి అనే రైతుకు చెందిన నాటు ఆవులో 4 మార్చి 2023న ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఆ పశువు చూడు నిర్ధారణ అయినందుకు ఏపీ ఎల్డిఏ సిఇఓ డాక్టర్ శ్రీనివాసరావు ప్రోత్సాహకంగా 2500 రూపాయలు, దాణా మరియు సప్లిమెంట్స్ అందజేసి అభినందించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన లింగ నిర్ధారిత వీర్యంలో చూడు నిలబడిన పశువులను అదికారులు పరిశీలించారు. అదే విధంగా రెండు సార్లు లింగ నిర్ధారిత వీర్యం వేసిన చూడు నిలబడిని పశువుల యజమానులకు వారు చెల్లించిన రూ-500 తిరిగి వారి యెక్క బ్యాంక్ అకౌంట్ లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎల్ డిఏ ఛైర్మన్ మాధవరెడ్డి,ఉప సంచాలకులు డాక్టర్ రమేష్, అబ్దుల్ ఆరీఫ్,సహాయ సంచాలకులు డాక్టర్ సురేష్ రాజు,పశువైద్యులు శివరామిరెడ్డి, చిరంజీవి,ప్రతాప్, నాగశిరీష,పారా స్టాఫ్ విజయలక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు భోజన పొట్లాలు పంపిణీ

విశాలాంధ్ర- రాజంపేట: హెల్పిం గ్ హాండ్స్ ఆధ్వర్యం లో మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి లో భోజనం పొట్లా లను పంపిణీ చేశా రు. గత కొంతకాలంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు భోజనం పంపిణీ చేయడం లేదని గ్రహించి ఈనెల 23వ తేదీ మంగళవారం నుంచి పది రోజులు పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు భోజనాలు పంపిణీ చేసేందుకు హెల్పింగ్ హాండ్స్ సంస్థ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ ప్రతినిధి పీవీ రమణ తెలియజేశారు. ఇందులో భాగంగా మంగళవారం 30 మంది రోగులకు భోజనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నష్టపోయిన రైతును ఆదుకుంటాం: ఎమ్మెల్యే మేడా

విశాలాంధ్ర -సుండుపల్లె : ఆదివా రం మధ్యా హ్నం గాలి వర్షం సృష్టించిన బీభత్సానికి నష్టపోయి న ప్రతి రైతన్నను ఆదుకునే ప్రయత్నం చేస్తామని రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లి కార్జున రెడ్డి అన్నారు.చేతికి వచ్చిన పంట ను నష్టపోయిన రైతుల బాధ వర్ణనాతీతమని, వారిని ఆదుకునేందుకు తాను శాయశక్తులా ప్రయత్ని స్తానని ఆయన హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్‌తో సదరు విషయంపై చర్చించానని, కలెక్టర్ సాను కూలంగా స్పందించి నష్టపో యిన ప్రతి రైతుకు న్యాయం జరిగే విధం గా చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారు లు పంట నష్టాన్ని సరిగా అంచనా వేయాలని ఏ రైతు నష్టపోకుండా చూడాలని ఆయన ఆదేశా లు జారీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దా ర్ మహబూబ్ చాం ద్, ఎంపీడీవో రామచంద్ర,ఉద్యానవన శాఖ అధికారి వనితా బాయ్, మండల ఎంపీపీ రాజమ్మ,వైఎస్ఆర్సిపి నాయ కులు రామస్వామి రెడ్డి, మంత్రి శివారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, భాను ప్రకాశ్ రెడ్డి, సర్పంచులు శ్రీనివాసులు,షరీఫ్, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

రాయవరంలో ఉచిత ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర -సుండుపల్లె : మండలంలోని రాయవరంలో మండల వైస్ ఎంపీపీ కదిరిచేని రెడ్డమ్మ ఆధ్వర్యంలో ఉచిత వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలోరాజంపేట పార్ల మెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, కడప జిల్లా జడ్పీ చైర్మన్ ఆకే పాటి అమర్ నాథ్ రెడ్డి, శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం ప్రతి గ్రామంలో ఉచిత ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు ప్రజలకు ఉచితంగా మంచి నీరు అందించేలాగా చూసారని మంచినీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కృష్ణ మోహన్ రెడ్డి, శివారెడ్డి, చంద్ర నాయక్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరిష పి ఎస్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ స్పందన అర్జీలు, రీ సర్వే, హౌసింగ్, గ్రామ వార్డు సచివాలయాల సమస్యలు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇల్ల నిర్మాణాలు నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సొంత స్థలాలలో ఇల్లు నిర్మించుకునే హౌసింగ్ లబ్దిదారులకు వెంటనే పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని తహసిల్దార్లకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయరాదని వారికి సూచించారు. అధికారులు స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎట్టి పరిస్థితులలో అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ, లోకి వెళ్లకుండా గడువులోగా అర్జీలను పరిష్కరించాలన్నారు. స్పందన అర్జీలకు సరైన విధంగా ఎండార్స్మెంట్ చేయాలని, అర్జీదారునికి కూడా అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంట్ పంపాలన్నారు. రీ సర్వే కార్యక్రమాన్ని పక్కాగా పకడ్బందీగా పూర్తి చేయాలని సర్వే పూర్తి అయిన గ్రామాలలో హద్దురాళ్లను తప్పనిసరిగా పాతించాలని సర్వేయర్లకు సూచించారు. సర్వే పూర్తయిన ప్రతి గ్రామానికి హద్దురాళ్లు తప్పకుండా నాటించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. ఏదైనా సమస్యతో అర్జీదారులు సచివాలయానికి వచ్చినప్పుడు వారి సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను ఎట్టి పరిస్థితులలో పెండింగ్లో ఉంచరాదన్నారు. జిల్లాలో 4జి మొబైల్ టవర్స్ ఏర్పాటుకు సంబంధించి స్థలాల ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాలని జిల్లాలో ఏర్పాటు చేయనున్న 4జి టవర్స్ కు సంబంధించి కంబైన్డ్ సర్వే ఎంత పూర్తి చేశారు, ఎన్ని టవర్స్ ప్రతిపాదించారు, ఎన్ని సైట్లు స్వాధీనం చేశారు, ఇంకనూ మిగిలినవి ఎన్ని తదితర వివరాలను తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. 4జి టవర్స్ కు సంబంధించి వెంటనే స్థలాలు గుర్తించి ఇవ్వాలన్నారు. గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఎంపీడీవోలు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఆయుష్మాన్ భారత్ ఈ కేవైసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అసైన్మెంట్ కమిటీ రిజిస్టర్లు సంబంధిత అధికారులు పక్కాగా పకడ్బందీగా మెయింటైన్ చేయాలన్నారు. రిజిస్టర్ లలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో తప్పకుండా సంతకాలు చేయించి రెండు రోజులు లోపల తమకు పంపాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులన్నీ గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చేసిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు బిల్స్ ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వంలో అందిన సమస్యలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, డిపిఓ ధనలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ప్రసన్నకుమార్, హౌసింగ్ పీడీ శివయ్య, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

- నాణ్యమైన విద్యుత్తునందించాలి
- మూడేళ్లలో ప్రజలపై రూ 18 వేల 93 కోట్ల భారం: బత్యాల

విశాలాంధ్ర-రాజంపేట: 2020 నుంచి 2023వ సంవత్సరం వరకు కేవలం మూడేళ్లలో జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల పైన రూ 18 వేల 93 కోట్ల రూపాయల భారం మోతుందని., అయినప్పటికీ నాణ్యమైన విద్యు త్తును అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, వెంటనే విద్యుత్ ఛార్జీలు తగ్గించి నాణ్యమైన విద్యుత్తును ప్రజలకు అందించాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి బత్యాల చెంగలరాయుడు తెలియజేశారు. విద్యుత్తు కోతలు, అధిక ధరల పైన మంగళవారం ఏపీ ఎస్పీడీసీఎల్ డి.ఇ కార్యాలయం వద్ద టిడిపి శ్రేణులతో ఆయన ధర్నా నిర్వహించారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించి నాణ్యమైన విద్యుత్తు అందించాలని ధర్నా కార్యక్రమంలో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ 2020 వ సంవత్సరంలో 500 యూనిట్లు దాటిన వినియోగదారుడు పైన 90 పైసలు అదనపు భారం మోపారని, 2021-23 లో రూ 3 వేల 82 కోట్లు అదనపు విద్యుత్తు చార్జీలు వసూలు చేశారని తెలిపారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ 36 వేల 261 కోట్లు, హిందూజాకు అప్పు చెల్లించేందుకు రూ 2834 కోట్లు అప్పు చేశారని.. ఈ ఋణం తీర్చేందుకు ప్రజలపై అదనపు విద్యుత్ భారం మోపారని ఆరోపించారు. ప్రభుత్వపరంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్ సంస్థలను మూసివేసి ప్రైవేటు సంస్థల ద్వారా విద్యుత్తు కొనుగోలు చేస్తున్నారని, రూ 5.30 పైసల థర్మల్ విద్యుత్తు ను యూనిట్ రూ 12 కు కొనుగోలు చేస్తూ మిగిలినది జె ట్యాక్స్ కింద వాసులు చేస్తున్నారని ఆరోపించారు. సౌర, పవన విద్యుత్తులను ప్రైవేట్ సంస్థలు యూనిట్ రెండు రూపాయలకే అందిస్తోందని., డ్యాంలో నీటి ద్వారా ఉత్పత్తి అయ్యే హైడల్ విద్యుత్తును 57 పైసలకే అందజేస్తున్నారని.. ఇలా తక్కువ ధరలకు విద్యుత్తు అందించే మార్గాలు జగన్ రెడ్డికి కనిపించడం లేదని అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు టిడిపి ప్రభుత్వంలో సౌర, పవన, హైడల్ విద్యుత్తు ఉత్పత్తి ద్వారా ప్రజలకు అతి తక్కువ ధరలతో నాణ్యమైన విద్యుత్తును అందించారని గుర్తు చేశారు. ఆర్ టి పి పి లో 1200 మెగా వాట్లు విద్యుత్తు ఉత్పత్తి అవుతోందని, అందులో ఒక యూనిట్ ద్వారా మాత్రమే ఉత్పత్తి చేస్తూ మిగిలిన యూనిట్లను జగన్ రెడ్డి హయాంలో మూసివేసి ప్రైవేటు సంస్థల ద్వారా కొనుగోలు చేస్తూ ప్రజల పైన భారం మోపుతున్నారని తెలిపారు. మండుతున్న ఎండలు, ఉక్కపోతలతో ప్రజలు అలమటిస్తున్నారని.. ఇప్పటికైనా విద్యుత్ ఛార్జీలు తగ్గించి ప్రజలకు కోతలు లేని నాణ్యమైన విద్యుత్తును అందించాలని, లేని పక్షంలో ముఖ్యమంత్రి పదవికి జగన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా శ్రీనివాసులు, తెలుగు మహిళ అనసూయమ్మ, బాపనయ్య నాయుడు, గుగ్గిళ్ళ చంద్రమౌళి, చింతల హరీష్, మైనారిటీ నాయకులు అబూబకర్, జడ శివ, భువనగిరి పల్లె తిరుపాలు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల బాదుడు కోతలపై ధర్నా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విద్యుత్ చార్జీల బాదుడు, కరెంటు కోతలు, జగన్మోహన్ రెడ్డి కమిషన్ల దోపిడీపై గుట్టపల్లి సబ్ స్టేషన్ వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. టిడిపి అధిష్టానం సూచనల మేరకు రాయచోటి నియోజకవర్గం ఇన్చార్జి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిన్న రెడ్డయ్య యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం గుట్టపల్లి సబ్స్టేషన్ వద్ద ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో విద్యుత్ ఇతర రాష్ట్రాలకు అమ్మేవారమని నాడు కోతలు లేవని విద్యుత్ ఛార్జీలు పెంచలేదన్నారు. నేడు జగన్ గవర్నమెంట్ అందుకు విరుద్ధంగా విద్యుత్ చార్జీలు పెంచి పరిశ్రమలకు పవర్ హాలిడే ప్రకటించారన్నారు. 2014లో 9529 మెగావాట్ల సామర్థ్యాన్ని చంద్రబాబు నాయుడు 2018 చివరినాటికి 19080 మెగావాట్ల విద్యుత్తును పెంచి జగన్మోహన్ రెడ్డి కి మిగులు విద్యుత్ ఇచ్చారన్నారు .టారిఫ్ ల కుదింపు, స్లాబుల మార్పు, ఫిక్స్ డిపాజిట్లు, అదనపు డిపాజిట్ల రూపంలో ఏడుసార్లు విద్యుత్ చార్జీల పెంపుతో వినియోగదారుల పై భారాన్ని మోపారన్నారు. ఈ కార్యక్రమంలో గోపీనాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, భయ్యా రెడ్డి ,ఎక్స్ ఎంపీటీసీ నారా ప్రభాకర్ నాయుడు, మండల మైనార్టీ అధ్యక్షుడు మునఫ్ , రాళ్లపల్లి వేణుగోపాల్ నాయుడు, కోట రోహన్ ,రంజిత్, కుమార్ టీఎన్ఎస్ఎఫ్ సాయికుమార్, మద్దిపట్ల వెంకటరమణ, నారా అశోక్ నాయుడు ,రాళ్లపల్లి లక్ష్మయ్య , ఖాదర్వుస్సేన్, శంకర రెడ్డి, తెలుగు యూత్ అధ్యక్షుడు హరి యాదవ్ , కూనాసి హరి యాదవ్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులపై కోట్లాది రూపాయల భారం: టిడిపి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విద్యుత్ చార్జీల బాదుడు కరెంటు కోతలు జగన్ రెడ్డి కమిషన్ల దోపిడి వల్ల విద్యుత్ వినియోగదారులకు కోట్లాది రూపాయలు భారం పడుతుందని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ క్విడ్ ప్రోకోలకు ప్రభుత్వ విద్యుత్ సంస్థల్లో వాటి సామర్థ్యం మేరకు ఎందుకు విద్యుత్ ఉత్పత్తి చేయడం లేదని అన్నారు. జగన్ రెడ్డి బినామీ ప్రైవేట్ విద్యుత్ సంస్థల వద్ద కమిషన్లకు అధిక రేట్లలో విద్యుత్తు కొనుగోలు, కమిషన్ల కోసం కృత్రిక కొరత సృష్టిస్తూ బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు 12 వేల కోట్లకు పైగా ఖర్చు చేశారని అన్నారు అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ వద్ద 60000 రూపాయల ధర ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు ఏకంగా 1,30,000 రూపాయలు పెంచుకుంటున్నారని నాసిరకం పరికరాల వల్లే థర్మల్ ప్లాంట్లలో విద్యుత్ బ్రేక్ డౌన్ మరియు సాంకేతిక లోపంగా కలరింగ్ కూకట్పల్లిలో 11 ఎకరాల హిందూజా నుండి కొట్టేసి క్విడ్ ప్రోకోగా వారికి 2800 కోట్లు ఇస్తున్నారుస్మార్ట్ మీటర్లలో 18 వేల రూపాయలు విలువగల దాన్ని 30 వేలకు కొనుగోలు చేస్తూ. అలాగే ఖర్చు చేయబోయే 31 వేల కోట్లలో 12 వేల కోట్లు కమిషన్ కొట్టేస్తున్నారని ఈ భారాలు మొత్తం వినియోగదారులపై వేస్తున్నారని అన్నారు తారీఫ్ లకు దింపు స్లాబుల మార్పు ఫిక్స్ చార్జీలు అదనపు డిపాజిట్లు రూపంలో ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచారన్నారు. 2014 సంవత్సరంలో 22.5 మిలియన్ యూనిట్ల లోటుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రస్థానం మొదలైంది అన్నారు. 2014 సంవత్సరంలో 95 29 మెగావాట్ల సామర్థ్యాన్ని చంద్రబాబు ప్రభుత్వం 2018 నాటికి 19080 మెగావాట్లకు పెంచి జగన్ రెడ్డికి నిగులు విద్యుత్ ఇచ్చింది అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం పదివేల మెగావాట్ల అదన పు అభివృద్ధి సౌకర్యం పెంచారు విద్యుత్తును ఇతర రాష్ట్రాలకు అమ్మే స్థాయికి ఎదిగామని చంద్రబాబు పరిపాలనలో కరెంటు కోతలు లేవు ధరలు పెంచలేదన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఒక యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచినది లేదు కరెంటు కోతలు బాగా పెరిగాయి. పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ప్రకటించారు. సేవలు నామమాత్రమైనప్పుడు చార్జీలు భారీగా పెంచడం ఎందుకని ప్రశ్నించారు. దీనికి కారణం ప్రభుత్వం అసమర్థత అవినీతి కాదా అన్నారు. పట్టణాల్లో ఎనిమిది గంటలు గ్రామాల్లో 12 గంటలు కరెంటు కోత ఉండేది ఈ స్థితిలో చంద్రన్న తన అనుభవం ప్రతిష్ట కఠోర కష్టంతో మూడు నెలల్లోనే. కరెంటు కోతల్ని నివారించారు 73 ఏళ్ల రాష్ట్ర. చరిత్రలో 20 మంది ముఖ్యమంత్రులు 7 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే చంద్రబాబు నాయుడు గారు ఒక్కరే 15 వేల మెగా యూనిట్ల ని ఉత్పత్తి చేశారన్నారు. దేశంలోనే మొదటిగా ఆసియాలోనే అతిపెద్ద అల్ట్రా మెగా సోలార్ పవర్ ప్లాంట్ ను కర్నూల్ లో స్థాపించిన చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో లోటును అధిగమించి కోతలు లేని 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించిన ఏకైక నాయ కుడు చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రబాబు ఐదేళ్లలో ఎప్పుడూ చార్జీలు పెంచలేదన్నారు. ఎప్పుడు కోతలు విధించలేదు అన్నారు చంద్రన్న జగన్ చేతిలో పెట్టిన విద్యుత్ ప్లాంట్లను సక్రమంగా నడుపుకుంటే ఈ సంక్షోభం వచ్చేది కాదన్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున ప్రధానమైన డిమాండ్లు.. కోతలు లేని కరెంటు ఇవ్వాలని, విద్యుత్ కొనుగోలు అవినీతిపైన మరియు ఒప్పందాల పైన విచారణ సంఘం ఏర్పాటు చేయాలని తెలిపారు. పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని, అవినీతి కోసం పెడుతున్న మోటార్లకు మీటర్లను వెంటనే ఉపసంహరించుకోవాలి అన్నారు. ఈ సమావేశంలో తెలుగు యువత నాయకుడు హరిప్రసాద్, మైనార్టీ నాయకుడు రఫీ, తుపాకుల రఫీ పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

- నూతనంగా నిర్మించిన రైతు భరోసా సచివాలయ హెల్త్ క్లినిక్ భవనాల ప్రారంభం
- నూతన భవనాల ప్రారంభంలో ఎమ్మెల్యే ఎంపీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. సంబేపల్లె మండల పరిధిలోని గుట్టపల్లి గ్రామం అంకిరెడ్డి గారి పల్లె వద్ద ఒకే ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన సచివాలయ రైతు భరోసా , విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ప్రజల ముంగిటకే సేవలు అందిస్తూ భరోసాని స్తోందన్నారు. వాలంటీర్లు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పని చేస్తున్నారని కొనియా డారు. వైద్యరంగంలో ముఖ్యమంత్రి జగన్ విప్లవాత్మక మార్పులు తీసు కొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఉప మండల అధ్యక్షులు పొత్తూరి రవీంద్రనాయుడు, సర్పంచులు చిదంబ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, గుది అనసూయమ్మ, తాసిల్దార్ మహేశ్వరి బాయ్, ఎంపీడీవో నరసింహులు, గాలివీడు ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షులు వాసుదేవ రెడ్డి, ఎంపీటీసీలు భద్రయ్య, మీసాల ఆంజనేయులు, మాజీ సర్పంచులు బట్ట ప్రభాకర్ నాయుడు, పాల వెంకటరమణ, వైసిపి నాయకులు కాకులపల్లి రమణారెడ్డి, రాళ్లపల్లి రవీంద్రనాయుడు, శ్రీనివాసరెడ్డి అన్నారెడ్డి, బుల్లి వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లు... ఇంటింటి దీపాలు: ఎంఎల్ఎ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వాలంటీర్లు గొప్ప సేవకులని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి మున్సిపల్ పరిధిలోని 25 వార్డు సచివాలయాల పరిధిలో జరిగిన మూడవ ఏడాది వాలంటీర్లకు వందనం- గ్రామ,వార్డు వాలంటీర్ల సేవలకు సేవామిత్ర-సేవా రత్న- సేవా వజ్ర పురస్కారాల ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర మూడు కేటగిరీల్లో ప్రభుత్వం వరుసగా మూడవ ఏడాది అవార్డులుతో సత్కరిస్తోందన్నారు.జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.విపక్ష ,అవినీతికి తావులేకుండా వాలంటీర్ల వ్యవస్థ పనిచేయాలని సూచించారు.గ్రామ, వార్డ్ వాలంటీర్లు తమ పరిధిలోని కుటుంభాలకు చేదోడు వాదోడుగా నిలిచి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందివ్వాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలును అర్హులందరికీ అందేలా వాలంటీర్లు సైనికుల్లా పనిచేయాలని శ్రీకాంత్ రెడ్డి సూచించారు. గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో గజ గజ వణికే చలిలోనూ, జోరు వర్షం లోనూ, ఎర్రటి ఎండలోనూ నాకు తోడుగా వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు నిలుస్తున్నారన్నారు. మున్సిపాలిటీ లోని ప్రతి వాలంటీర్ ను శ్రీకాంత్ రెడ్డి పేరు పేరునా పలుకరించారు.ప్రతి వాలంటీర్ కు శ్రీకాంత్ రెడ్డి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, బేపారి మహమ్మద్ ఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్,సుగవాసి శ్యామ్,ఆసీఫ్ అలీఖాన్,ఫయాజ్ అహమ్మద్,గువ్వల బుజ్జిబాబు, అన్నా సలీం,నవరంగ్ నిస్సార్ తదితరులు వాలంటీర్ల సేవలుపై ప్రసంగించారు.

అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు

- మొదటి సమావేశంలో జిల్లాలో 277 అక్రిడేషన్లు మంజూరు
- జిల్లా కలెక్టర్ గిరీశా పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వివిధ మీడియా సంస్థలలో పనిచేస్తున్న అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అధ్యక్షతన కలెక్టరేట్ మినీ విసి హాల్లో మంగళవారం మధ్యాహ్నం 2023, 2024 సంవత్సరానికి ప్రభుత్వం జర్నలిస్టులకు అందజేస్తున్న అక్రిడేషన్ కార్డులకు సంబంధించి నూతన అక్రిడేషన్ల జారిపై జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం 2 సంవత్సరాల కాలపరిమితితో జిల్లాలోని జర్నలిస్ట్లకు అక్రిడేషన్ల మంజూరు నిమిత్తం ప్రభుత్వ ఉత్తర్వులు : 38 జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఐ అండ్ పి ఆర్) డిపార్ట్మెంట్ తేది. 30.03.2023 జారీ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను అనుసరించి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ద్వారా నిబంధనలు మేరకు అర్హతలు కలిగిన పాత్రికేయులకు అక్రిడిటేషన్లు ఇవ్వాలని నిర్ణయించినట్టు కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం సమర్పించిన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలన్నారు. ఈ మేరకు జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు, పిరియాడికల్, ఫ్రీలాన్సర్స్, వెటరన్ పాత్రికేయులలో అన్ని నిబంధనలు పూర్తిచేసిన వారికి మొదటి విడతలో 277 మందికి అక్రిడిటేషన్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వీరికి త్వరలోనే కార్డులు మంజూరు చేస్తామన్నారు. ప్రస్తుతం అక్రిడేషన్ మంజూరు కాని వారికి జీవోలోని నిబంధనల మేరకు సంబంధిత డాక్యుమెంట్స్ అన్ని ఆన్లైన్ ద్వారా సమర్పించిన పిదప తదుపరి కమిటీ సమావేశంలో పరిశీలించి అక్రిడిటేషన్లు మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలో జర్నలిస్ట్ బస్ పాస్ ఎలిజిబుల్ అయ్యేలా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ కన్వీనరు మరియు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి భరత్ కుమార్ రెడ్డి, డిపిఆర్ఓ పురుషోత్తం, పిఆర్ఓ ధర్మ నాయక్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు నరసింహారాజు (ఈనాడు), కృష్ణయ్య (ఆంధ్రప్రభ), సర్ఫరాజ్ (సాక్షి), మురళి (సివిఆర్), జిల్లా మీడియా గృహ నిర్మాణ శాఖ పీడీ శివయ్య, కార్మిక శాఖ, ఆర్టీసీ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

పేదలకు భూములు దక్కకుండా అసైన్డ్ భూములను అధికార పార్టీ నాయకులకు కట్టబెట్టే ప్రయత్నం మానుకోవాలి

- చర్చ వేదికలో ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బందెల ఓబయ్య కానగల మునయ్యలు అధ్యక్షత వహించి హాలో తీర్మానాలు చేయడం జరిగింది. ఈ చర్చా వేదికకు ముఖ్య అతిథులుగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు కే ఆంజనేయులు, ఎస్సీ ఎస్టీ రాయలసీమ హక్కుల నాయకుడు జేవీ రమణ, బి ఎస్.పి పార్టీ రాష్ట్ర నాయకులు గుర్రప్ప, టీడిపి ఎస్సీ సెల్ నాయకుడు ఆమూరి బాలరాజు, దళిత మిత్ర సేవా సంఘం కైపు రామాంజనేయులు, దళిత ఐక్యవేదిక నాయకులు వెంకటన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సి సుబ్రహ్మణ్యం, అన్వేష్, హేతువాద సంఘం నాయకులు సిఆర్వి ప్రసాద్, లోక్సత్తా పార్టీ నాయకులు శ్రీకృష్ణ, ఇన్సాఫ్ నాయకులు కేసి బాదుల్లా, ఎమ్మార్పీఎస్ నాయకులు ఉగ్ర నరసింహ, డిహెచ్పిఎస్ నగర నాయకులు పుష్ప రాజు పాల్గొని ప్రసంగించారు. మొదటగా అసైన్ కమిటీకి సంబంధం లేకుండా ఆన్లైన్లో ఎక్కించిన భూములు అన్నింటి పైన విచారణ జరిపి రద్దు చేయాలి.జాయింట్ కలెక్టర్ మరియు డిఆర్ఓ ఆర్డీవో స్థాయిలో అర్హులైన పేదలకు విచారణ జరిపి అర్హత ఉన్న వారిని ఎంపిక చేసి భూ పంపిణీ చేపట్టాలి.దళితులు గిరిజనులు వెనుకబడిన వర్గాల కాడ భూములను కొనుగోలు చేసి అక్రమంగా ఆక్రమించుకున్న కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి.నాలుగు రెవెన్యూ డివిజన్లో ఎంపిక చేసిన ప్రభుత్వ భూముల లిస్టులను గ్రామ సచివాలయంలో ప్రదర్శన చేయాలి.అసైన్మెంట్ కమిటీకి సంబంధం లేకుండా ఆన్లైన్ ఎక్కిన భూములను వెంటనే రద్దు పరచాలి. నేడు దళిత హక్కుల పోరాట సమితి మరియు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన ప్రభుత్వ భూములు పేద ప్రజలకు దక్కేనా అనే చర్చా వేదిక సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ప్రభుత్వం జిల్లాలో అసైన్మెంట్ కమిటీకి సంబంధం లేకుండా ప్రభుత్వ భూములను యదేచ్ఛగా ఆన్లైన్లో వన్ బి అడంగల్

ఎక్కించుకొని అలాగే అధికార పార్టీ నాయకులు బినామీ లతో వేలాది ఎకరాలు ఆన్లైన్లో ఎక్కించు కునే ఇప్పటికే కబ్జా చేసి ఉన్నారు. ఇటువంటి ఇటువంటి భూ అక్రమా లపై అధికారుల మద్దతుతో పాల్పడిన కబ్జాకార్లకు మద్దతుగా అధికార వైసీపీ ప్రభుత్వం అసైన్డ్ కమిటీ సంబంధం లేకుండా ప్రభుత్వ అసైన్డ్ భూములపై వారికి శాశ్వత హక్కులు ఇచ్చే అధికారాన్ని జిల్లా కలెక్టర్ మరియు నియోజకవర్గాలలో ఎమ్మెల్యేకు అసైన్డ్ కమిటీకి చైర్మన్గా నియ మించడం ద్వారా ప్రభుత్వ భూములను అసైన్డ్ భూములను పేదలకు దక్కకుండా చేయడమే అన్నారు. కావున జిల్లా కలెక్టర్ ఈ విషయంలో జోక్యం చేసుకొని నాలుగు డివిజన్లో బద్వేల్ జమ్మలమడుగు పులివెందుల కడప అసైన్డ్ కమిటీకి సంబంధం లేకుండా ఆన్లైన్లో అధికారులతో కుమ్మక్కు అయ్యి ఆన్లైన్ ఎక్కించుకున్న అధికార పార్టీ నాయకుల భూములను గ్రామ సచివాలయాల్లో బయటపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళిత సంఘాలన్నిటినీ కలుపుకొని అసైన్డ్ కమిటీ సంబంధం లేకుండా ఆక్రమణకు గురైన అక్రమంగా ఆన్లైన్ అయినా భూముల రక్షణ కోసం ఉద్యమం చేపడతామని అలాగే ఈ నెల స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దృష్టికి అఖిలపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరుగుతుందని కావున జిల్లాలోని అన్ని ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బాలకృష్ణ యాదవ్కు ఘన సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అఖిలభారత యాదవ మహా సంఘం ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కడప పార్లమెంట్ కన్వీనర్ గా నియామకమైన బాలకృష్ణ యాదవ్ కు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బాలకృష్ణ యాదవ్ మాట్లాడుతూ బిజెపిలొ కష్టపడి పని చేసే కార్యకర్తలకు ఎప్పుడు స్థానం ఉంటుందని అన్నారు. నాకు కడప పార్లమెంట్ కన్వీనర్ గా పార్టీ పదవి ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల సుభిక్షం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా పని చేస్తానని అన్నారు. పార్టీ కోసం ఎప్పుడు ప్రజలకు అందుబాటులో వుండి పని చేస్తాననీ ఆయన తెలిపారు. అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ అధ్యక్షులు బసగాని లచ్చుమయ్య యాదవ్ మాట్లాడుతూ బాలకృష్ణ యాదవ్ గత 30 సంవత్సరాలుగా రాజకీయాలలో కొనసాగుతూ బీసీల కోసం చేసిన కృషి ఎనలేదన్నారు. బిజెపి పార్టీలో చేరిన అనతికాలంలోనే ఆయన చేసిన సేవలు గుర్తించి పార్టీ బిజెపి కడప పార్లమెంట్ కన్వీనర్ గా నియమించడం చాలా సంతోషక రమన్నారు

రాబోవు రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆయన కోరారు. ఈ సన్మాన కార్యక్రమం యాదవ మహా సంఘ సభ్యులు గంగాదేవి గంగయ్య యాదవ్, ప్రతాప్ యాదవ్, విజయ్ కుమార్ యాదవ్, తిరుమల రెడ్డి యాదవ్, సంజీవ రాయుడు యాదవ్, సిద్ధం నాగార్జున యాదవ్, దాసరి వెంకటేష్ యాదవ్, తుంగా చంద్ర మోహన్, సుబ్బరాయుడు యాదవ్ రవితేజ యాదవ్ రాజశేఖర్ యాదవ్ అచ్చయ యాదవ్, కిరణ్ యాదవ్ బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి అనంత కేశవరావు,లక్ష్మణరావు, యాదవ్ మహా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాబోయే జూన్ మాసం నుంచి కురిసే వర్షాలకు అన్నమయ్య జిల్లాలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్ జూన్ మాసం నుంచి కురిసే వర్షాలపై ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డివిజనల్ అధికారులు, మండలాధికారులు, తాసిల్దార్ లు, ఎంపీడీవోల కు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... నైరుతి రుతుపవనాల వల్ల జూన్ మాసం నుంచి కురిసే వర్షాలకు జిల్లాలో ఎటువంటి సమస్యలు తలె త్తకుండా సంబంధిత అధికారులందరూ అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలన్నారు. జూన్ మాసం నుంచి వర్షాలు మొదలవుతాయని జిల్లాలో మరమ్మతులకు గురైన కుంటలు, వాగులు, వంకలపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల వల్ల అనుకోని విపత్తులు సంభవించినట్లయితే జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. వర్షాల వల్ల ఎటువంటి నష్టం వాటిల్లకుండా అన్ని శాఖలు సమన్వయంతో టీం వర్క్ చేయాలన్నారు. జిల్లాలోని 30 మండలాలలో ఎక్కడ ఎటువంటి సమస్య తలెత్తిన అధికారులందరూ సమిష్టిగా సమస్యలు ఎదుర్కోవాలన్నారు. భారీ వర్షాల వల్ల ఆస్తి నష్టం, ప్రాణ నష్టం, జరిగిందని ఏ మండలం నుంచి ఫిర్యాదు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి ఆర్డీవో రంగస్వామి, ఏవో బాలకృష్ణ, కోఆర్డినేషన్ విభాగపు సూపరింటెండెంట్ శ్రావణి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ప్రసన్నకుమార్, హౌసింగ్ పీడీ శివయ్య, డిపిఓ ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కాలనీలో ఇంటింటికీ తాగునీటి కొళాయి ఏర్పాటు

- సర్పంచ్ అనుమతులతో పర్యవేక్షిస్తున్న సర్పంచ్ తనయుడు

విశాలాంధ్ర-పీలేరు :పీలేరు మండలంలోని బోడుమల్లువారిపల్లె పంచాయతీ జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి పనులు జోరందుకున్నాయి. ఇంటింటికి తాగునీటి కొళాయి అందుబాటులోకి వచ్చింది. ఇటీవల జర్నలిస్ట్ కాలనీ సమస్యల పై వార్త కథనాలు వెలువడ్డాయి. జర్నలిస్ట్ కాలనీ సమస్యలపై ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందింది. దీనిపై దివిటి, విశాలాంధ్ర వార్తా పత్రికలలో వెలువడిన వార్తా కథనాలపై పంచాయతీ యంత్రాంగం స్పందించింది. ఎంపీడీవో మురళీమోహన్ రెడ్డి సూచనలతో సెక్రటరీ హరిబాబు నాయుడు ఆధ్వర్యంలో పంచాయతీ బోర్డు జర్నలిస్ట్ కాలనీ సమస్యల పరిష్కారానికి తీర్మానాలను ఆమోదించింది. ఈ నేపథ్యంలో సర్పంచ్ తనయుడు జ్ఞాన జర్నలిస్ట్ కాలనీలో తాగునీటి సౌకర్యం



నిమిత్తం నీటి గొట్టాలను ప్రతి వీధిలోను ఏర్పాటు చేసి కొళాయిలను బిగించు కునే సౌకర్యం కల్పించారు. నిరుప యోగంగా ఉన్న బోరును వినియోగం లోకి తీసుకొచ్చేలా మరమ్మ తులు చేయించారు. గతంలో బోరు స్టార్టరు చోరీకి గురైన విషయం తెలుసుకొని నూతన స్టార్టర్ ను ఏర్పాటు చేశారు. దీంతో జర్నలిస్ట్ కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని పలువురు జర్నలిస్టులు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులను సర్పంచ్ తనయుడు జ్ఞానతో పాటు వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకుడు సుంకర చక్రధర్(చక్రి) పలువురు జర్నలిస్టులు పర్యవేక్షించారు.

నీటి ప్రాజెక్టులను అడ్డుకోవడం నీతిమాలిన చర్య

- ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాజెక్టుల ద్వారా శాశ్వతంగా పిలేరు , పుంగనూరు ప్రాంతాలకు నీరు అందిస్తాం
- పిలేరు ప్రెస్ మీట్ లో ఎంపి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: నీటి ప్రాజెక్టులను అడ్డుకోవడం నీతిమాలిన చర్యఅని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాజెక్టుల ద్వారా శాశ్వతంగా పిలేరు , పుంగనూరు ప్రాంతాలకు నీరు అందిస్తామని పిలేరు ప్రెస్ మీట్ లో ఎంపి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాటలాడు తు తాగు, సాగునీటి సమస్య శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాలనే లక్ష్యంతో నిర్మిస్తున్న మూడు ప్రాజెక్టులను తెలుగుదేశం పార్టీ నేతలు కోర్టులో కేసులేసి అడ్డుకోవడం దుర్మార్గమని లోక్సభ ప్యానల్ స్పీకర్, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటరెడ్డి

ఆరోపించారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం తరఫున న్యాయ పోరాటం చేసి త్వరలోనే ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. తంబళ్లపల్లె వద్ద రెండు టీఎంసీలు, నిమ్మనపల్లి సమీపంలో ఒక టీఎంసీ, ఆవులు పల్లి ప్రాజెక్టు మూడన్నర టీఎంసీల కెపాసిటీతో ప్రాజెక్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు.పీలేరు నియోజకవర్గంలో జగనన్న కాలనీలో బాగంగా 24 వేల మందికి ఇల్లు మంజూరు చేసినట్లు ఎంపీ తెలిపారు.ఇప్పటికీ పీలేరులో 100 రోడ్లు నిర్మించామని, మరో 60 రోడ్ల నిర్మాణం త్వరలోనే చేపట్టనున్నట్లు తెలిపారు.అభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు.నీటి సౌకర్యం ఉంటేనే ప్రాజెక్టులు ఏర్పాటు చేయగలుగుతామని తెలిపారు.పీలేరు ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి తో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు.

మంద కృష్ణ మాదిగ పై పెద్దిరెడ్డివ్యాఖ్యలు వెనక్కు తీసుకుని క్షమాపణలు చెప్పాలి

- ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు బండకింద మనోహర్ మాదిగ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగన్ ప్రభుత్వం లో ఎస్సీ, ఎస్టీ లపై జరుగుతున్న ఆకృత్యాలను విజయవాడ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంద కృష్ణ మాదిగ ప్రశ్నిస్తే , సమాధానం చెప్పలేక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంద కృష్ణ మాదిగ పై వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని మాదిగ జాతికి క్షమాపణ చెప్పాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు బండకింద మనోహర్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక రాయచోటి ఎమ్మార్పియస్ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లో ఎం ఆర్ పి ఎస్ సంబేపల్లి మండల కన్వీనర్ సీవీ రమణ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ రాయచోటి మండల కన్వీనర్ గుంటిమడుగు ఆనంద్ మాదిగ, జిల్లా నాయకులు ద్వారక మాదిగ, ఎం ఆర్ పి ఎస్ సుండుపల్లి మండల కన్వీనర్ గడ్డం మహదేవ మాదిగ లతో కలిసి ఆయన మాట్లాడుతూ ఆదివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జగన్ ప్రభుత్వంలో, గత ప్రభుత్వం లోనూ జరిగిన దళిత, గిరిజనుల పట్ల జరిగిన లోపాలను గుర్తు చేస్తూ, భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని కోరిన మందకృష్ణ మాదిగ చంద్రబాబు ఇచ్చే పేమెంట్ కోసమే వైసిపి పార్టీని విమర్శించారని పెద్దిరెడ్డి విమర్శించడం అవగాహనా రాహిత్యం కు నిదర్శనమనీ అన్నారు. జగన్ మంత్రివర్గ కూర్పు లో సామాజిక న్యాయంను పాటించి అణగారిన వర్గాలకు మేలు చేశారని, జగన్ ప్రతిపక్ష నేతగా జలదీక్ష చేసినప్పుడు ఇచ్చిన మద్దతు, ప్రత్యేక హెూదా కోసం వైసిపి చేసిన ఆంధ్రా బంద్ లో భాగంగా ఒంగోలు బంద్ లో వై.వి సుబ్బారెడ్డి తో కలిసి 3000 మంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో కలసి మంద కృష్ణ మాదిగ పాల్గొన్నప్పుడు జగన్, పెద్దిరెడ్డి ఎంత పేమెంట్ ఇచ్చారో, ఎప్పుడు, ఎక్కడ, ఎవరి సమక్షంలో ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేస్తూ, ఇలాంటి చవకబారు, పసలేని విమర్శలు మానుకోవాలని సూచించారు. పాలకులు ఎవరైనా దళిత, గిరిజన, ఇతర అణగారిన వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిన ప్రతి సందర్భంలో ప్రశ్నించే గొంతుకుగా మంద కృష్ణ మాదిగ నిలిచారన్న విషయం గుర్తు యావత్ సమాజానికి తెలుసన్నారు. 40 ఏళ్లు రాజకీయాల్లో వుండి అనేక పదవులు అనుభవించిన పెద్దిరెడ్డి,

మందకృష్ణ మాదిగ తెలంగాణా వ్యక్తి అని, ఆంధ్రా లో ఏమీ పని అని ప్రశ్నించడం, రాజ్యాంగం కల్పించిన ఎవరైనా,ఎక్కడైనా నివాసం, వ్యాపారం, సామాజిక సేవా ఉద్యమాలు, రాజకీయాలు చేసుకోవచ్చు అనే కనీస పౌర హక్కులు, స్వేచ్ఛ గురించి తెలీకపోవడం విచారకర మన్నారు. మంద కృష్ణ మాదిగ ఆంధ్రా లో అడుగు పెట్టవద్దని కండీషన్ పెడుతున్న పెద్దిరెడ్డి, ఆ లెక్కన పుంగనూరు లోనే వ్యాపారులు చేసుకోకుండా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, భారతదేశ వ్యాప్తంగా, దేశ విదేశాల్లో ఎలా వ్యాపారాలు చేస్తారని, మాకు లేని హక్కులు, పెద్దిరెడ్డి కి ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణ లో మంద కృష్ణ కెసిఆర్ ని ప్రశ్నించలేదని పెద్దిరెడ్డి మాట్లాడడం హాస్యాస్పదం గా వుందని, కెసిఆర్ 2014 లో ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన క్షణం నుండి నేటి వరకు నిరంతరము కెసిఆర్ అప్రజాస్వామిక, రాజ్యాంగ విరుద్ధ,అవినీతి, కుటుంబ, దళిత వ్యతిరేక పాలన పై నిరంతరం యుద్ధం చేస్తూ ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నది మంద కృష్ణ మాదిగ అనే విషయం తీసుకోవాలని, అనుమానం వుంటే, గత 9 ఏళ్ల వార్తాపత్రికలు, టీవీ చానెల్ వీడియో లను పరిశీలిస్తే తెలుస్తుందని హితవు పలికారు. దక్షిణ భారతదేశంలో దళిత, గిరిజన ఇతర పేద వర్గాల సమస్యల కోసం నిరంతరం పోరాటాలు చేసే మంద కృష్ణ మాదిగ పై విమర్శలు మాని, రద్దు ఐన 27 ఎస్సీ ఎస్టీ పథకాలను, 4 ఏళ్లు గడుస్తున్నా ఒక్క రూపాయి రుణాలు మంజూరు చేయని మాదిగ, మాల,రెల్లి , గిరిజన కార్పొరేషన్ ల కు నిధుల మంజూరు కోసం, ప్రక్కదారి పట్టించిన వేల కోట్ల ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల మంజూరు కోసం జగన్ తో పెద్దిరెడ్డి పోరాడి ఎస్సీ, ఎస్టీ ప్రజల రుణం తీర్చుకోవాలని హితవు పలికారు. జగన్ ప్రభుత్వం 151 సీట్లతో, 51% ఓట్లతో అధికారంలోకి రావటానికి అత్యంత కీలక పాత్ర పోషించిన మాదిగ, ఇతర ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల కృతజ్ఞత చూపకపోగా, వారి, వారి నాయకత్వం పట్ల కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడటం వైసిపి పార్టీ రాజకీయ భవిష్యత్తు కి మంచిది కాదని సూచించారు. రాజంపేట పార్లమెంటు నియోజకవర్గంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం లో 25 వేలు నుండి 40 వేల వరకు మాదిగల ఓట్లు వున్న విషయం మరిచి పోవద్దని గుర్తు చేశారు.

ఘనంగా వైసిపి యువ నాయకుడు సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ప్రముఖ పరిశ్రమ వేత్త వీరబల్లి బసిరెడ్డి కుమారుడు ఉత్సాహవంతుడు, విద్యావంతుడు, ప్రజా



ఆదరణ కలిగిన వైసిపి యువ నాయకులు బసిరెడ్డి సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఐటిఐ సర్కిల్ లోని తమ ఎస్బి ఎమ్మెస్ టైల్స్ షో రూమ్ వద్ద తమ కార్యాలయంలో అభిమానుల మధ్య టపాసులు బాలసంచారలు కాల్చి మధ్య భారీగా కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వీరబల్లి బసిరెడ్డి మాట్లాడుతూ మా కుమారుడు పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం నిర్వహించ మన్నారు. అంతే కాకుండా భవిష్యత్తులో వ్యాపార రంగంలోనే దిన దినా అభివృద్ధి చెందుతూ పదిమందికి ఉపాధి కల్పించే స్థాయిలో ఉండాలని ఆయన కోరారు అలాగే నా కుమారుని అందరూ ఆశీర్వదిం చాలని కోరారు.

ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్స్ అందజేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- రైల్వేకోడూరు: ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి ఆధ్వర్యంలో కె.బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 3 నెలలు ట్రైనింగ్ పూర్తి చేసుకున్న 30 మందికి మంగళవారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు సర్టిఫికెట్స్,మరి కొంతమందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి మార్గాలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న వారందరూ స్వతంత్రంగా ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. నిరుద్యోగ యువకులకు శిక్షణ ఇవ్వడం, జాబ్ మేళా తదితర పథకాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకుంటున్నామన్నారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ప్రముఖ న్యాయవాది ఆర్ సి సురేష్ బాబు, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచి దార్ల చంద్రశేఖర్, రాజంపేట డివిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బత్తల సుబ్రమణ్యం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీలత, కళాశాల స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.